RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బన్ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 162 పేజీలు: 08 గురువారం27నవంబర్2025



## వరాలు ఇవ్వడానికి

# నేను సీఎం కాదు

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీకు వరాలు ఇవ్వడానికి తాను ముఖ్యమంత్రి స్థానంలో లేనన్నారు. మీకు ఏది కావాలన్నా సీఎంను అడగాలన్నారు.మీకు ఇచ్చేంత బడ్జెట్ తన దగ్గర లేదన్నారు. ఉన్న డబ్బంతా పథకాలకు ఖర్చు చేసేస్తే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని అన్నారు.తానేదో తాత్కాలిక పరిష్కారంగా 20 కోట్లు ఇచ్చేసి, మీతో చప్పట్లు కొట్టించుకుని వెళ్ళిపోవడానికి రావడం లేదన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలన్నారు. కోనసీమ జిల్లాలో కొబ్బరి రైతాంగానికి సంబంధించి శాశ్వత పరిష్కారం వెతికే దిశలో ఇది తొలి సమావేశమన్నారు. ఓట్ల కోసమో, మీతో చప్పట్లు కొట్టించుకోవడానికో ఇక్కడికి రాలేదన్నారు. ఓడినా, గెలిచినా సమస్యలను పరిష్కరించాలనేది తన లక్ష్యమన్నారు.




## వృద్ధులకు 10 లక్షల

# ఆరోగ్య భీమా

ప్రజా గొంతుక డెస్క్ వృద్ధులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా మొత్తాన్ని రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ రూ.5 లక్షల ఆరోగ్య బీమాను అంది స్తున్నారు.అయితే అర్హులైన కుటుంబాలకు ఈ బీమా కవరేజీని రూ.10 లక్షలకు పెంచారు. ఈ పథకం వినియగం.. ప్రయోజనాల పైన కేంద్రం కీలక సమాచారం వెల్లడించింది. భీమా తీసుకున్న తొలి రోజు నుంచే అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్

# లైసెన్సు రద్దు

ప్రజా గొంతుక డెస్క్ డ్రైవింగ్ నిబంధనల్ని ఉల్లంఘునల కేసుల్లో జరిమానాల కంటే ముందు హెచ్చరికలు జారీ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ఐదుసార్ల కంటే ఎక్కువగా నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసేలా త్వరలోనే కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నట్టు అధికారులు వివరించారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర రహదారులు, మున్సిపాలిటీల్లో ట్రాఫిక్ మార్కింగ్ , రోడ్ మార్కింగ్ లను సరిచేయాలని అన్నారు. వాహనాల ఫిట్ నెస్ కోసం ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు




# తెలుగు భాషలో రాజ్యాంగం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రాల ప్రజలకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. భారత రాజ్యాంగం హిందీ, ఇంగ్లీష్‌లో మాత్రమే ఎక్కువగా కనిపిస్తోంది.ఇకపై తెలుగువారు కూడా భారత రాజ్యాంగాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగాన్ని తొమ్మిది భాషలలో డిజిటల్‌గా విడుదల చేశారు.



# ఎంఎల్ఏ గా ప్రమాణం చేసిన నవీన్



ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన వి. నవీన్ యాదవ్ బుధవారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు.నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఉప ఎన్నిక ప్రచారం సమయంలో విపక్షాల నేతలు తనను, తన కుటుంబ సభ్యులను అవహేళన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాగంటి గోపినాథ్ మరణించకపోయినా ఉప ఎన్నిక జరిగేదని అన్నారు. మాగంటి మరణించడంతో తాము ఎన్నికల పిటిషన్‌ను ఉపసంహరించుకున్నామని ఆయన చెప్పారు.



# టీటీడీకి రూ.9 కోట్లు విరాళం

ప్రజా గొంతుక డెస్క్ అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు మంతెన రామలింగరాజు, కుమార్తె మంతెన నేత్ర, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదుగా రూ.9 కోట్లు విరాళంగా అందించారు.

# తెలంగాణ అభివృద్ధికిఒక మైలురాయి

ప్రజా గొంతుక డెస్క్ నగరంలో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్‌ను నెలకొల్పడం తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని బెంగుళూరు – హైదరాబాద్‌ను డిఫెన్స్ మరియు ఎయిరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.తెలంగాణపై ఎంతో నమ్మకంతో గ్రూపు తన ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నందుకు ఆ సంస్థకు మా అభినందనలు. ఈ సెంటర్ ఏర్పాటు ఎయిరోస్పెస్, రక్షణ రంగంలో తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటర్. ఈ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు సాఫ్రన్‌కు చెందిన ఎం88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమత్తులు, ఓవర్ హాల్ (ఎంఆర్ఓ) కు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన పరిణామం" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం27నవంబర్2025

# రాష్ట్ర పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుదశలవారీ షెడ్యూల్ విడుదల: ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె, రాబోయే పంచాయతీ ఎన్నికలపై కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమావేశంలో పాల్గొన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలరాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలు మూడు విడతల్లో జరుగనున్నట్లు కమిషనర్ తెలిపారు.1వ విడత పోలింగ్: డిసెంబర్ 112వ విడత పోలింగ్: డిసెంబర్ 143వ విడత పోలింగ్: డిసెంబర్ 17గ్రామాల రిజర్వేషన్ వివరాలు, పోలింగ్ విడతలు, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వంటి సమాచారం టి-పోల్ వెబ్‌సైట్, యాప్‌లో వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు.ఓటర్ జాబితా %ఌ% పోలింగ్ కేంద్రాలునవంబర్ 23న ఫైనల్ ఓటర్ జాబితా ప్రకారం ఎన్నికలు జరగనున్నాయి. రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్‌క్యాస్టింగ్ జరిగే కేంద్రాల వివరాలు కమిషన్‌కు పంపాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల్లో వెలుతురు, ఫర్నిచర్, పవర్ సప్లై వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.నోటిఫికేషన్ %ఌ% నామినేషన్లునవంబర్ 27 ఉదయం 10:30 గంటలకు మొదటి విడత నోటిఫికేషన్ విడుదల.నవంబర్ 27%–%29: ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ల స్వీకరణ.నవంబర్ 30: నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన అభ్యర్థుల జాబితా ప్రకటింపు.డిసెంబర్ 1: అప్పీల్స్ స్వీకరణ గడువు.డిసెంబర్ 2: అప్పీల్స్ పరిష్కారం.డిసెంబర్ 3 మధ్యాహ్నం 3 గంటల వరకు: నామినేషన్ల ఉపసంహరణ.అదే రోజు తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ.ఎన్నికల కార్యకలాపాలునామినేషన్ల పరిశీలన, అప్పీల్స్, గుర్తుల కేటాయింపుపకడ్బందీగా సాగేందుకు జిల్లా ఎన్నికల అధికారులు మార్గదర్శకాలు జారీ చేయాలని సూచించారు.ఎన్నికల నియమావళి అమలు చర్యలుఅనుమతి లేకుండా ప్రింటర్లు ప్రచార పదార్థాలు ముద్రించకుండా ఆదేశాలు ఇవ్వాలి. అభ్యర్థుల వ్యయ వివరాల నమోదు కోసం ధరలను ఖరారు చేయాలి.ప్రతి మండలంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, ఒక ఏఈఓ, ప్రతి జిల్లాకు స్టాటిక్ సర్వేలెన్స్ టీం ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ఎంసీఎంసీ ముందస్తు అనుమతి తప్పనిసరి. తనిఖీల్లో నగదు, బంగారం, పరికరాల సీజ్ సమయంలో రశీదు తప్పనిసరిగా ఇవ్వాలి, హాజరు కావలసిన అధికారి వివరాలు రశీదులో ఉండాలని తెలిపారు. పంట డబ్బులు తీసుకెళ్లే రైతులకు రశీదు భద్రపరచుకోవాల్సిందిగా అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వివరాలుకలెక్టర్ మాట్లాడుతూ,,గ్రామ పంచాయతీ రిజర్వేషన్ వివరాలను టి-పోల్‌లో అప్లోడ్ చేశామని, మొదటి విడతగా 5 మండలాల్లో నామినేషన్ స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలు కోసం ఎఫ్ ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాలు ఏర్పాటు చేశామని, ఎంసీఎంసీ, మీడియా సెల్ ఏర్పాటు ప్రారంభించామని చెప్పారు. సమావేశంలో జెడ్పీ సిఇఓ నరేందర్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 26 ప్రజా గొంతుక డెస్క్ శంషాబాద్ లోని ఐరా కన్వెన్షన్ హాల్ లో మంగళవారం రాత్రి జరిగిన వలిగొండ మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి మనవరాలు "తార" జన్మదిన వేడుకలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా ఈ జన్మదిన వేడుకలకు అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, పోతనక్ ప్రమోద్ కుమార్, కుసుజా శ్రీనివాస్ పంతులు, గోలి పింగల్ రెడ్డి, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ తుమ్మల యుగేందర్ రెడ్డి, వలిగొండ మాజీ సర్పంచ్ లలిత శ్రీనివాస్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అరూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగొండ పట్టణంలో మహబూబ్‌నగర్ నల్లగొండ రహదారి విస్తరణకు శంకుస్థాపన...



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:26 ధర్వేశిపురం నుండి నాగార్జునసాగర్ ఎక్స్ రోడ్డు వరకు 4 లేన్ రహదారిగా రూపకల్పన.ప్రాజెక్ట్‌పై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభంమొత్తం రూ.50 కోట్ల వ్యయంతో రహదారి బలపర్చడం, ఆధునీకరణ పనులు.రాకపోకలు సులభతరం చేసే, నల్లగొండ అభివృద్ధికి కీలక ముందడుగుగా నిలిచే ప్రాజెక్ట్..

## రోడ్డు మీద ఆరబోస్తున్న ధాన్యం...



ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులునల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:26 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ లో మిర్యాలగూడ రోడ్డు ఇరు వైపుల చెక్ పోస్ట్ ఫ్లై ఓవర్ వద్ద రైతులు ఇష్టారాజ్యంగా ధాన్యం ఆరబోస్తున్నారు వాహనదారులకు ప్రతి రోజు ఇబ్బంది కలుగుతున్న రైతులు ఇష్టారాజ్యంగా ధాన్యం ఆరబోయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అలాగే పోయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయి చాలా ప్రమాదాలు అయి మరణాలు కూడా సంభవించిన దాఖలాలు ఉన్నాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు



## వచ్చే నెల 3న మద్దిమడుగు ఆంజనేయస్వామి మాల ఇరుముడి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బల్మూర్ మండలంలోని బాణాల గ్రామంలో మద్దిమడుగు ఆంజనేయస్వామి మాల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా వచ్చేనెల 3న తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గ్రామానికి చెందిన రాత్లావత్ మంజుల రమేష్ నాయక్ దంపతులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.గత కొన్ని సంవత్సరాలుగా కుల, మత భేదాలు లేకుండా సామాజిక సేవ భావంతో అన్నదాన కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తున్న ఈ దంపతుల సేవను గ్రామ ప్రజలు, భక్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీనివాస్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 26:మెదక్ జిల్లా. శివంపేట మండలం, శివయ్యగూడెం, లచ్చి రెడ్డి గూడెం ఉమ్మడి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న తరుణంలో, కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, శివంపేట పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద పట్లూరి మాధవరెడ్డి, సుధీర్ రెడ్డి, వారాల గణేష్, కుమ్మరి ఆంజనేయులు, కమలయ్య గారి వెంకటేష్,వర్రే మల్లేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మండల దళిత సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

మండల దళిత సంఘం అధ్యక్షులు భరత్ కుమార్ కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య) వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సిములు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గుర్తు చేసుకుంటూ రాజ్యాంగ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ 1949 సం "నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాదాపు 76 సంవత్సరాలు అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 అమలు అయిందని అన్నారు.అయితే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను,సమానత్వం,స్వేచ్ఛ సౌభ్రాతృత్వం,లౌకిక రాజ్యం రాజ్యాంగానికి మతం కులం జాతి లేదని తెలిపారు.అందుకే భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువలను ప్రచారం చేసినప్పుడే సమాజంలో హింసాత్మక దాడులు, మత విద్వేషాలు తొలగిపోవాలని అన్నారు.మన పిల్లలు విజ్ఞానవంతులుగా ప్రతి రంగంలోనూ పోటీ పడి మన హక్కులను సొంతం చేసుకున్నప్పుడే నిజమైన రాజ్యాంగం అమలులోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకులు,సొసైటీ చైర్మన్ మొగులయ్య,వెంకటేశం,వెంకట్రాములు, బిచ్చయ్య,వెంకటయ్య గౌడ్,కృష్ణయ్య గౌడ్,రాఘవేందర్,వెంకటయ్య,రాంచెందర్,బాబు,కొమ్ము శ్రీనివాస్,వినోద్,శ్రీనివాస్, కృష్ణ,బాను,రాహుల్,బబ్లు,రమేష్,పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పద్మశాలి గార్డెన్ లో జరిగిన లడే బుచ్చి బాబు - రజితదంపతుల కుమార్తె,వాడికారి సుజాత-గోపీనాథ్ దంపతుల కుమారుడు రాజేష్- సుప్రియాగార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.ఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, ఎడ్ల శశిధర్ రెడ్డి,మోకిడే ప్రభాకర్,ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత, మురహరి విజయ్,ఎర్ర రాజు,సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, ఉపాధ్యక్షులు రాథూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు, కార్యదర్శి చేను నరేష్,మాస్ శివ, యువ మోర్చా నాయకులు చిలువేరు అన్వేష్, ఊరటి శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

## నాగేశ్వరరావుకు జాతీయస్థాయిలో అవార్డు అభినందనీయం..నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:26 నల్గొండ జిల్లా మిర్యాలగూడ వాసి ఫోటో జర్నలిస్ట్ పుల్ల నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తన స్వగృహంలో, పుల్ల నాగేశ్వరరావును శాలువా, పూలదండ, మెమెంటోలతో సన్మానించారు. జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు అభించినట్లు అయిందని, ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన నగదు రివార్డ్ కొరకు సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ అవార్డుతో నాగేశ్వరరావుకు మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి మరెన్నో అవార్డులు పొందాలని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# జక్క కొమరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన మాజీపెద్ది సుదర్శన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ తండ్రి జక్క కొమురయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షుడు .%=౦౦% స్టేట్ మాజీ డైరెక్టర్. మాజీ జడ్పిటిసి సొసైటీ చైర్మన్లు. సొసైటీ డైరెక్టర్లు.మండల కమిటీ సభ్యులు. మాజీ మండల ప్రజా ప్రతినిధులు. మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు. మాజీ వార్డ్ మెంబర్లు. అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు. గ్రామ నాయకులు. కార్యకర్తలు. పార్టీ నాయకులు. ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.




# రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ గడ్డం. వంశీ కృష్ణ

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా కాలేజీలో "సమకాలీన భారతదేశంలో రాజ్యాంగవాదం %–% న్యాయం, సమానత్వాన్ని నిలబెట్టడం అనే అంశంపై స్మారక ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో నల్సార్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు ముఖ్య వక్తగా పాల్గొని రాజ్యాంగం, న్యాయం, సమానత్వం వంటి అంశాలపై లోతైన ఉపన్యాసం ఇచ్చారు. ఆయన ప్రాసంగం అత్యంత ప్రేరణాత్మకంగా, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందని ఎంపీ వంశీ కృష్ణ తెలిపారు. "ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు నుండి చాలా విషయాలు నేర్చుకున్నాం, ఇది ఒక గొప్ప అనుభవం అని ఎంపీ పేర్కొన్నారు.ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దార్శనికత భారత రాజ్యాంగానికి పునాది అయిందని, నేటి భారత యువత న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలను కాపాడే దిశగా ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్ న్యాయవాదులు సామాజిక న్యాయం , ప్రజాస్వామ్యం పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, న్యాయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# రాయన్ పల్లి మాజీ సర్పంచ్ సిద్ద గౌడ్ మృతి బాధాకరం.

డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి.
ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి నవంబర్ 26) మెదక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యం. అంజాగౌడ్ సోదరుడు రాయన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధ గౌడ్ గుండె పోటుతో బుధవారం మృతి చెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి రాయిన్ పల్లి గ్రామానికి చేరుకొని సిద్ధ గౌడ్ భార్య లక్ష్మిని,అన్న అంజ గౌడును ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. ఆకస్మికంగా కుటుంబ సభ్యుణ్ని కోల్పోవడం చాలా బాధాకరమని అని అన్నారు.వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా సిద్ధ గౌడ్ సర్పంచ్ గా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.వీరివెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి,నాయకులు కొత్తపల్లి. కిష్టయ్య, యాదగిరి,మైస గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి విద్యుత్ శాఖ

# ఏఈ నుండి ఏడి గా నియమితులైన కె. రామారావు కి ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం నేలకొండపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏ ఈ గా కొనసాగుతూ మండల కేంద్రంలోని తన సేవలందిస్తూ అందరూ మన్నెను పొంది ఇల్లందుకు ఏడి గా బదిలీ అయిన సందర్భంగా ఇంకా ఎన్నో అత్యున్నతమైన పదవులు పొందాలని ఎమ్మార్పీఎస్ పక్షాన హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం ఈ యొక్క కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల సురేష్ మాదిగఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగ ఎం ఎస్ పి నాయకులు మద్దెల కాళహస్తి

# కాంగ్రేస్ పార్టీ కార్యకర్తకు అండగా సేవాదళ్ టీమ్



దుగ్గొండి ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి మండలం గుడిమహేశ్వరం గ్రామంలో గత కొంత కాలంగా సోరియాసిస్ వ్యాధితో భాదపడుతున్న మాడిశెట్టి శేఖర్ ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం పరామర్శించి,10000/–రూపాయల ఆర్థికసహాయం అందించిన దుగ్గొండి మండల కాంగ్రేస్ పార్టీ సేవాదళ్ సభ్యులుఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్,మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్,మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మండల ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్,బ్లాక్ కాంగ్రేస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,మండల సీనియర్ నాయకులు పుచ్చకాయలు బుచ్చిరెడ్డి,బండారి రమేష్,కొమ్మా లక్ష్మయ్య,కొత్తపెల్లి తిరుపతి,అజ్మీర తిరుపతి,రెముడాల దామోదర్ రెడ్డి,మట్ట స్వామి యాదవ్,శంకేసి రమేష్,రేవూరి వెంకట్ రెడ్డి,బండారి ప్రకాష్,ధారావత్ రాజు,కోట నరేష్,పర్లపెల్లి బాబు,పొన్నాల మైపాల్,అల్లాపురం ప్రదీప్,కొలుగూరి సుమంత్,మరియు గ్రామ నాయకులు కూరతోట ఉప్పలయ్య,పుప్పాల చంద్రయ్య,రాంబాబు,కూరతోట చేరాలు,రమేష్,కస్తూరి మల్లయ్య,మాడిశెట్టి నాగరాజు,కస్తూరి నరేష్,సమ్మయ్య,ఈర్ల మొగిలి,పుప్పాల సారయ్య,అడప రాజు,తదితరులు పాల్గొన్నారు.




# వేసవి కాల శిబిరంలో బోధించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) నవంబర్26::మద్దూరు. మండలంలోని రేబర్తి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవికాలం శిబిరంలో ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థులకు వివిధ కళాకృతులలో శిక్షణ ఇచ్చినటువంటి ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బాకీ చంద్రబాను ఆధ్వర్యంలో బోధించిన ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దూరు మండల విద్యాధికారి వరదరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు ఇమ్మడి రామిరెడ్డి, బూరుగు కనకయ్య, వంటేరు రాజిరెడ్డిలను ఉద్దేశించి మండల విద్యాధికారి వరదరాజు మాట్లాడుతూ, విద్యను వేసవికాలం సెలవులలో విద్యార్థులకు బోధించి పిల్లలను అన్ని రంగాల్లో ఆరితేరే విధంగా తయారుచేయడం మంచి పరిణామం అని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేసవి కాల శిబిరంలో పాఠశాలలో విద్యార్థులకు బోధించి మన జిల్లాలోని మంచి పేరు తేవడం మన మండలానికి గొప్ప గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సన్మానం చేసిన ఉపాధ్యాయులు సంపత్ కుమార్, చంద్ర రెడ్డి, రవి, మల్లేశం శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, రఫత్ ఉమర్, భాస్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన రామాజీ పేట ఉన్నత పాఠశాల విద్యార్థిని



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల రామాజీపేట్ గ్రామానికి చెందిన ఎనుగంటి సాహిత్య అమెచ్యూర్ కబడ్డీ రాష్ట్రస్థాయిలో డిసెంబర్ నెల 2 తేదీ నుండి 4 తేదీ వరకు నల్గొండ జిల్లా లో జరిగే జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ని ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు యువజన క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



–జిల్లామహిళా కోఆర్డినేటర్ లావణ్య జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో నవంబరు 26 " 76వ భారత రాజ్యాంగ దినోత్సవం " నుండి జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు దళిత ఆదివాసి ల మానవ రాజ్యాంగ హక్కులపై అధ్యయన సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ ల పై జరిగిన దాడులకు సంబంధించి జనవరి 25వ తేదీన హైదరాబాద్లో రాష్ట్రస్థాయి పబ్లిక్ ఇయర్ రింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో టీవీవియు ఆధ్వర్యంలో ఆరు జిల్లాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అధ్యయనం లో భాగంగా ఈరోజు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎడ్ కోటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సర్కిల్ నుండి రాజుమార్గుండా మహాత్మా గాంధీ సర్కిల్ నుండి పాత బస్టాండు సభ వేదిక వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది "76వ భారత రాజ్యాంగ దినోత్సవం " సందర్భంగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులతో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశం నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. 76వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల గూర్చి మాట్లాడటం జరిగింది ఈ యొక్క రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను భారత పౌరులందరికీ సమానంగా కల్పించబడ్డాయి పీడిత వర్గాలకు మార్గదర్శకంగా ఈ యొక్క హక్కులను పొందుపరచడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో టి.వి.వి.యు మండల కోఆర్డినేటర్ పద్మ గారు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర జి నర్సింలు జిల్లా మహిళా కోఆర్డినేటర్ లావణ్య గట్టు మండలం అధ్యక్షులు ఎం మహేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది గ్రామ యూనియన్ సభ్యులు వజ్రమ్మ రహేళమ్మ మరియమ్మ సుబ్బారావు లతోపాటు యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది అభినందనలతో..జి. నరసింహులుజిల్లా కోఆర్డినేటర్ తెలంగాణ వ్యవసాయ ఉత్తిదారుల యూనియన్



# గాగిళ్ళాపుర్ ప్రాథమికోన్నత పాఠశాలకు సి.ఎస్.ఆర్ నిధులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) నవంబర్26::మద్దూరు. మండలం గాగిళ్ళాపుర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలకు, శ్రీ షిరిడి సాయిబాబా టెంపుల్ ట్రస్ట్ సహకారంతో, తౌటి భూమయ్య ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్ నిధులతో రాగిజావ, బెల్లం, పప్పులు, ఎక్కాల పుస్తకాలు, గ్యాస్ స్టవ్ సిలిండర్ విరాళంగా అందజేయడం జరిగింది. ప్రభుత్వం మూడు రోజులు అందజేసే నాణ్యమైన రాగిజావకు అదనంగా మిగతా మూడు రోజులు కూడా రాగిజావ అందిస్తున్నందుకు విద్యార్థిని విద్యార్థులు తౌటి భూమయ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ, విద్యార్థుల శ్రేయస్సు గురించి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరగోని హరి ప్రసాద్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు భగవాన్, సరళ, అనురాధ, వెంకటరాజు, బాలరాజు, రవితేజ, చంద్రకళ, ఉమారాణి, మానస, యామ ఉమారాణీ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం27నవంబర్2025



## 46 జీఓ నునిరసిస్తూ ధర్నా

చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహము వధ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసి అధ్వర్యములో 46 జి ఓ ను నిర సిస్తు పెద్ద ఎత్తున ధర్నా చేయటం జరిగింది.ఈ కార్యక్రమము లో బిసి జాక్ స్టేట్ కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ ఎస్టి బీసీ జాక్ జిల్లా కన్వీనర్ శాంతి కుమార్,జిల్లా నాయకులు అశోక్ యాదవ్ యాదవ్,రాకేష్,గలయ్య,రవి,కిరణ్ ముధురాజ్,అశోక్, జావేద్,సర్వైల్ శ్రీనివాస్,చిన్నం బాలరాజ్,సురేష్,నరేందర్,స్వామి,సాయికుమార్,నాగరాజు,సాయి,రాకేష్ఈ కార్యక్రమములో చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడాడు కామారెడ్డి మానిపెస్టోలో చెప్పిన మాటలతీ అధికారములోకి వచ్చి 46జీ ఓ నీ ఇచ్చి రిజర్వేషన్ ఇవ్వకుండా ఎలక్షన్స్ లోకి వెళ్ళటం దుర్మార్గమని,బిసి ప్రజాలు ఇకనైనా మేలుకోని ఎలక్షన్స్ లో మాయమాటలు చెప్పే వర్గం వారికీ ఓట్లు వేయా కుండా జెఎసి వ్యక్తులకు ఓట్లు వేసి గెలిపించుకొని మోసం చేసిన పార్టీ లకు బుద్ధిచెప్పాలని తెలుపుతు జీ ఓ ను కాల్చి వేయటం జరిగింధని అన్నారు.



### అయ్యప్పస్వామి దేవాలయానికి సౌండ్ సిస్టమ్ భజన
## వస్తువులను అందజేసిన వెంకట రెడ్డి

చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ లొని శ్రీ సత్యదేవా సహిత అయ్యప్ప స్వామి దేవాలయానికి కచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి గారి 27వ శబరి యాత్ర సందర్భంగా అయ్యప్ప దేవాలయానికి భజన మండలి సంబదిన1పిన్ డిజే మనిటర్, వైర్ లేష్ మౌత్, 4 మౌతులు, 2డిక్కీలు, 3తాలలు, 2గజ్జలు దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి కి అందజేసినారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కమిశెట్టి భాస్కర్ గురుస్వామి మాట్లాడుతు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు గురుస్వామి కుటుంబంనికి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలని కోరారు.దేవాలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు బోరెం రాజశేఖర్ రెడ్డి సుక్క సుదర్శన్ తీరందాస్ జగన్నాథం మరియు గుంటోజు ఆంజనేయ చారి తదితరులు పాల్అనుగ్రహంన్

## ఆ ఊర్లో గెలిచేది ఎర్రజెండానే

మరోసారి పోటీకి సై అంటున్న సిపిఐ-సిపిఎంప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు దేశంలో రోజురోజుకీ కమ్యూనిస్టులు అవసరం పెరుగుతుందని పదేపదే కమ్యూనిస్టు నేతలు చెబుతున్న మాట ఇది..ఈ గ్రామాన్ని చూస్తే ఆ మాట నిజమనే అనిపిస్తుంది.ఖమ్మం జిల్లా మధిర మండల పరిధి మల్లవరం గ్రామంలో సుమారు వెయ్యి ఓట్లు ఉన్న ఆ గ్రామంలో సిపిఐ సిపిఎంను మాత్రమే ఆ గ్రామ ప్రజలు ఆదరిస్తారు.మా గ్రామ సమస్యలు ఎర్రజెండాతోనే పరిష్కారం అవుతాయని భావించిన గ్రామ ప్రజలు ఎర్రజెండా వైపే మొగ్గుచూపుతున్నారు.మిగతా పార్టీలకు అక్కడ నామ మాత్రమే ప్రాధాన్యత ఉంది.అయితే గత ఎన్నికల్లో మల్లారం పంచాయతీని సిపిఎం గెలుచుకోగా మల్లవరం,రొంపి మల్ల జాలిముడి రామచంద్రపురం నాలుగు గ్రామాలకు కలిపి ఒక ఎంపీటీసీ ఉండగా ఆ స్థానాన్ని సిపిఐ గెలుచుకుంది.మల్లవరం గ్రామంలో ప్రధాన పోటీ సిపిఐ సిపిఎం మధ్య ఉండగా మిగతా పార్టీలు ఆ పార్టీలతో కలిసి స్థానిక ఎన్నికలకు వెళ్లే పరిస్థితి కనిపిస్తుంది.ఈసారి మల్లవరం సర్పంచ్ స్థానాన్ని సిపిఐ కైవసం చేసుకోవాలని చూస్తుంది ఇదే క్రమంలో సిపిఎం కూడా మరోసారి పంచాయతీ మీద కన్నేసింది.

## భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు.



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.రాతలకు నోచుకోని రాజ్యాలకు రాశుల నిలిచిన రనగోన ధ్వనులకు రణమే నినాదమని మోగించిన గంటలకురాక్షస క్రీడల మూలాల ముగింపునకు రాతీయుగంనాటి పాలన సంస్కరణలకు రాజీలేని మార్గము ప్రతిష్టించుటకు రాష్ట్ర ప్రజలందరూ ఆమోదించిన చట్టంకు రాజముద్రపు సహకరించిన ప్రజామోదంకు రాజ్యాంగము రాతపూర్వకమైన చట్టం రాజ్యమేలుబడిని చిత్రించే రచనా చుట్టం!!మనిషి కేంద్రంగా పరిగణించిన మారుమూలాలకు విశదీకరించే వ్యవస్థ విలువను తెలియజేసే వినమ్రమమైన వనరులను కాపాడే ఒద్దికైన గ్రంథం పాలనా వ్యవస్థ పరిమళాలు పరిగణించే ప్రతిక్షణం నిఘా పెంచే దీపం వెలుగుల గూడు గూడుకు గౌరవం పెంచే గమనమే గగ్గోలు మీమాంసాలకు గుర్తింపుపైన గలమే హక్కుల ఆర్తనాధాలను పొందుపరిచిన బాధ్యతల బంధాలను సూచించిన సమ్మిళితమే!!ఎల్లలు ఎరిగిన ఏకాంతంలేని భూభాగం విడమర్చి వివరించిన విపులమైన విస్ఫోటనము దిక్కులు చూపిస్తూ దారిని అందించిన రహదారి దమన కాండను నిలబెట్టి దాసోహం దోస్తీ దగాకోరు దౌర్జన్యాలకు దహించలేని రూపకల్పనము అన్యక్రాంతం అంచులు చూసిన ఈ భాగం అదమరచి పెదవి విరుపును సహించని సహనం సోదరా భావం సాంగత్యం సమమే స్వేచ్ఛగా సాగించే జీవన ప్రయాణానికి సాగే సమానత్వం నింపుకున్న సత్చరిత్రల సూత్రమే!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ

## చింతల భూపాల్ రెడ్డి గారి ఆశయాలను సాధిస్తాం



దండా అరుణ్ కుమార్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులుచౌటుప్పల్ న్యూస్ :(ప్రజా గొంతుక) చౌటుప్పల్ మున్సిపాలిటీలో నీ 9 ,11,17,18,20, వార్డుల లో భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో కాలనీవాసులు నివాళు లు అర్పించండి జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ఏ ఆపద వచ్చిన పరిష్కారానికి దిక్కయి నిలిచాడని అన్నారు. భూపాల్ అన్న స్ఫూర్తితోనే చౌటుప్పల్ నాలుగు ఎంపీటీసీలను గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. పార్టీ నిర్మాణంలో ఒక ప్రణాళిక బద్దంగా యువ కార్యకర్తలను నిరంతరం ప్రోత్సహిస్తూ కొత్త తరాన్ని తయారు దిశగా కార్యకర్తల వ్యక్తిగత మంచి చెడులు తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ చిన్న పెద్దలను అన్న, తమ్మి, అంటూ అందరినీ కలుపుకొని పోయి మృదుస్వభావిగా అందరి నాలుకల్లో మెదలాడే వాడని అన్నారు. చౌటుప్పల్ మండల ప్రజలందరికీ పెద్ద దిక్కుగా ఉంటూ పార్టీలకు అతీతంగా ఎంత తెగని పంచాయతీలను కూడా భూపాల్ రెడ్డి పరిష్కారం చేసేవాడని అన్నారు. చౌటుప్పల్ కి ఒక పెద్ద దిక్కును కోల్పోయామని ప్రజలందరూ విలపిస్తున్నారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు శాఖ కార్యదర్శి గుణముని ఐలయ్య, 11వ వార్డు శాఖ కార్యదర్శి చింతకింది పాండు, 17వ వార్డు కార్యదర్శి ఎండి ఖయ్యూం ,20వ వార్డు కార్యదర్శి ఎం డి జానీ బాయ్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, గోపగోని లక్ష్మణ్, బత్తుల దాసు, కందగట్ల ఆనంద్, ఎండి రేష్మ, గుణముని రాములు, కలకుంట్ల శివ, రహీం, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, వెల్తురు జంగయ్య ,ఎండి హమీద్ ,గంట శంకర్ రెడ్డి, ఎండి కాసిం ,తదితరులు పాల్గొనడం జరిగింది.



## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన:ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ప్రజాగొంతుక/ వరంగల్ /26 /నవంబర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు భార్గవి రెడ్డి-హృదయ్ కుమార్ రెడ్డిలను ఆశీర్వదించారు.బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి-ఉమారెడ్డి దంపతుల ఏకైక కుమార్తె భార్గవి రెడ్డి పెళ్లి ముదిరెడ్డి వెంకటరెడ్డి-శ్రీలక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు హృదయ్ కుమార్ రెడ్డితో ఘనంగా జరిగింది.హన్మకొండ రాంపూర్ రెడ్డి కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్,మాజీ ఎంపీ కవిత తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు



### కొమురయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు
## అర్పించిన బీసీ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ చెన్నారావుపేట వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో మాజీ ఎంపిపి, బీసీ నాయకులు జక్క అశోక్ యాదవ్ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, నర్సంపేట పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, నర్సంపేట మండల నాయకులు కడారి కుమారస్వామి, సంగినేని లకన్ ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు గొర్రె వంశీ, మద్దెబోయిన రమేష్ యాదవ్ లు పాల్గొన్నారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్
## ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోనవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ బి జై దాస్ మాట్లాడుతూ రాజ్యాంగ పలాలు అందరికీ అందాలని అందరికీ విద్య అవకాశాలు కల్పించబడాలని ఆర్థికస్మానతలు లేకుండా ఉండాలని ప్రసంగించారు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి తారియా మాట్లాడుతూ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రచన సంఘం 1947 ఆగస్టు 29 ఏర్పడిందని. ఏడుగురు కమిటీ సభ్యులకు అధ్యక్షులుగా అంబేద్కర్ వివిధ దేశాల రాజ్యాంగాన్ని సుమారుగా మూడు సంవత్సరాలు పర్యటించి ముఖ్యమైన అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని వాటి ఫలాలు అనుభవిస్తున్నామని రాజ్యాంగం ప్రకారం అందరికీ స్వేచ్ఛ సమానత్వం న్యాయం అందాలని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎండీ షహీన్ బేగం కె గురవయ్య ఆర్ సి ఎహె సాంబయ్య,బి ఉపేందర్, జి విక్రమ్, టీ దేవదాస్ ఎం లాలయ్య, కె కొండలరావు ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానంతరం అధ్యాపకులు విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలాభిషేకం చేయడం జరిగింది.



### ఘనంగా కాజీపేట కృష్ణ - కౌసల్య పెళ్లి రోజు వేడుకలు
## అరిఫా రోషిని వృద్ధాశ్రమంలో.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం నవంబర్ :26
అశ్వాపురం మండలం గ్రామం నందు గల వృద్ధాశ్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయ్ మరియు ఎస్సీ ఎస్టీ సింగరేణి కాలరీస్ కి సంబంధించిన ఏడు జోన్లలో ఉపాధ్యక్షులు 40వ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా జరిగినాయి. కేక్ కట్ చేసి, వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ చేసి, వృద్ధాశ్రమం నిర్వాహకులకు 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేసినారు. ఈ సందర్భంగా కాజీపేట కృష్ణ మాట్లాడుతూ మా 40 వా పెళ్లిరోజు వేడుకలు ఈ వృద్ధాశ్రమంలో చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు కన్నా తల్లిదండ్రులు భారంగా ఉండే ఈ రోజుల్లో తన తల్లిదండ్రులు కంటే ఎక్కువగా చూసుకుని వారి మంచి చెడ్డలు, వారి యోగ క్షేమాలు దగ్గర ఉండి చూసుకొని కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాబోయే నూతన దంపతులు కార్తీక్ ఈ కార్యక్రమంలో కాబోయే నూతన దంపతులు కార్తీక్- సంధ్య మరియు వృద్ధాశ్రమం నిర్వాహకురాలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ గ్రామ బీఆర్ఎస్ శాఖ ప్రధాన కార్యదర్శి ఆత్మీయ స్నేహితుడు తెల్లూరి రమేష్ శ్రీమతి విష్ణుకుమారిల ముద్దుల కూతురు గౌతమి సాయికుమార్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులకు తన ఆశీస్సులు అందించినతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్ గౌతమి %-% సాయికుమార్ దంపతులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ జంట జీవితం సుఖ-సంతోషాలతో సిరిసంపదలతో నిండిపోవాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సీనియర్ నాయకులు శ్రీ పాసంగులపాటి కోటేశ్వరరావు శ్రీమతి మంద హైమవతి శ్రీమతి అంతోటి జయకుమారి తోటపల్లి స్వామి యార్లగడ్డ శ్రీనివాసరావు అంతోటి వెంకటేశ్వర్లు వేణు గోపాల్ మరియు ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పాల్గొని తమ ఆశీస్సులు అందజేశారు.



## సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఆకాంక్ష రెడ్డి.

శాలువతో సత్కరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 26 :సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన ఆంక్షా రెడ్డి గారిని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ గారు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ మహిళల నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుందని,ఆ దిశగా అంక్షా రెడ్డి వంటి ధైర్యవంతమైన నాయకులు పార్టీకి బలం చేకూరుస్తారని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు అంక్షా రెడ్డి పోషిస్తున్న పాత్ర ఆదర్శప్రాయమని, ఆమె కొత్త పదవిలో ప్రజలకు మరింత చేరువవుతూ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, నాచారం గుట్ట చైర్మన్ రవీందర్ గుప్తా,బాలేష్ గుప్తా,సి ఆర్ జానకిరాములు, ఆశాజ్యోతి మల్లేశం, సిద్ధి రాములు,లంబు వెంకటేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కుర్తి రైతు రవీందర్ అదృశ్యం కుటుంబసభ్యుల ఆందోళన



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామానికి చెందిన బేరే రవీందర్ (45), తండ్రి లక్ష్మీనారాయణ, వృత్తి వ్యవసాయం, బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తర్వాత తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఇంటి నుంచి బయలుదేరిన ఆయన సాయంత్రం వరకు కనిపించకపోవడంతో బంధువులు, పరిచయస్తుల వద్ద విస్తృతంగా వెతికినా ఎటువంటి సమాచారం లభించలేదు.దీంతో ఆయన భార్య బేరే శైలజ ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో శోధన చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు క్రింది ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు ధర్మసాగర్ : 8712685010 ఇన్స్పెక్టర్, ధర్మసాగర్ : 8712685127 సబ్ఇన్స్పెక్టర్, ధర్మసాగర్ : 8712584494



## చదువుల తల్లి కి ఆపన్నహస్తం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన కే.మేఘన ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించి ప్రస్తుతం హైదరాబాదులో డిగ్రీ చదువుతోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రూ.10 వేలు చెల్లించలేక ఆమె ఇంటర్‌కి సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకోలేకపోయింది. అవి పట్టణంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల దగ్గరే ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ మొదటి ఏడాది పరీక్షలు బుధవారం ప్రారంభమైనప్పుడు పరీక్షలకు హాజరయ్యేందుకు అవసరమైన ఇంటర్ మెమో,టి.సి.స్టడీ సర్టిఫికెట్లు లేని కారణంగా ఆమె పరీక్షలు మిస్సయ్యే పరిస్థితి ఏర్పడింది.దిక్కుతోచని స్థితిలో ఉన్న మేఘన తల్లి వరలక్ష్మికి సమాజ సేవకుడు కడాలి నాగరాజు అండగా నిలిచాడు.ఆయన కొంతమంది దాతలను సంప్రదించి పరిస్థితిని వివరించగా స్పందించిన విశ్రాంత ఉపాధ్యాయుడు గోర్స నాగరాజు రూ.5 వేలు, ఆలీ మోటార్స్ అధినేత మై సర్ అలీ ఖాన్ మరో రూ.5 వేలు అందించారు.ఈ మొత్తం రూ.10 వేలను సంబంధిత ప్రైవేట్ కళాశాల యాజమాన్యానికి అందజేయగా, వారు వెంటనే మేఘనకు అవసరమైన సర్టిఫికెట్లను అందించారు.వరలక్ష్మి ఆ సర్టిఫికెట్లను వెంటనే ఆన్లైన్లో కూతురికి పంపడంతో మేఘన తన డిగ్రీ పరీక్షలకు హాజరవ్వగలిగింది.తమకు అండగా నిలిచిన వారికి వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపింది.



## దీక్ష దివస్ పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకుల సన్నిక సమావేశం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ భవన్‌లో ఈ నెల 29న దీక్ష దివస్ పురస్కరించుకొని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సన్నిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షత వహించగా, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, జిల్లా పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,, "దీక్ష దివస్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు. తెలంగాణ ఉద్యమ సారధి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రాణత్యాగాలకు సిద్ధమై ప్రారంభించిన నిరవధిక నిరాహార దీక్షే రాష్ట్ర సాధనకు దారితీసింది. ఆ దీక్ష ఉద్యమంలో తెలంగాణ ప్రజలకు నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం నింపింది" అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ ఓదెల, మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, దాసరి ఉష, రవీందర్, మారుతి, ఇంజంపల్లి నవీన్, జక్కుల శ్రీకాంత్ తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లాడ లో శ్రీ సూరమాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయం కి శంకుస్థాపన నిర్వహించిన గౌడ సంఘం

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు భారీగా హాజరైనా గౌడ సంఘం కుల పెద్దలు మహిళలు స్వామి వారి శంకు ని తీసుకొని తల్లాడ గ్రామం అంతా ఊరేగింపు గా తిరిగి పూజ కార్యక్రమం లో పాల్గొన్న భక్తులు తల్లాడ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి అర్చకులు రాజేష్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా శంకు ని ఊరేగింపు గా తల్లాడ పురవిధుల్లో తిరిగారు. అయితే గౌడ సంఘం పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆ తరువాత శంకుని అందరూ కలిసి పాలాభిషేకం చేసి పూజ కార్యక్రమంచేసారు.తధానంతరం శంకుస్థాపన మహోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయ్ ),మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, మొక్క. బసవయ్య, అనుమోలు. క్రిష్ణ, ఇజ్జగాని. గోవింద్ రావు, మొక్క. క్రిష్ణ, గుండ్ల. నాగయ్య, బొడ్డు. వెంకటేశ్వర రావు, రామలక్ష్మణ్,పెరిక.కిరణ్,మొక్క. సైదులు, సమ్మెట. రామక్రిష్ణ, పెరిక. అయ్యప్ప, పెరిక.శ్రీనివాసరావు(బ్యాంకు ),మొక్క. రాంబాబు, పెరిక. క్రాంతి, సున్నం. తిరుపతి రావు, ఇజ్జగాని. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖలో గందరగోళం

పిల్లల రక్షణ వ్యవస్థలు పరిపాలనలో అగమ్యగోచరంగా మారిన పరిస్థితి రెండు జిల్లాల్లోనే నోటిఫికేషన్లు %-% మిగతా జిల్లాల్లో బ్యాన్ ఎందుకు? ప్రజా గొంతుక న్యూస్ హైదరాబాద్ నవంబర్ 26 తెలంగాణ రాష్ట్రంలోని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలో అనాధ మరియు నిరాధార పిల్లల రక్షణకు సంబంధించిన వ్యవస్థలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని జిల్లాల నుండి వచ్చిన నివేదికలు వెల్లడిస్తున్నాయి. నియామకాలు లేకపోవడం,జీతాలు ఆగిపోవడం, కమిటీల గడువు ముగిసినా వ్యవస్థలు పనిచేయకపోవడం వంటి అంశాలు పిల్లల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదుసిబ్బంది కొరతతోపిల్లల హక్కులు ప్రమాదంశిశుగృహాలు, బాలసదనాలు, బాలరక్ష భవన్, చైల్డ్ లైన్,డిసిపియు లలో భారీ ఎత్తున ఖాళీలు ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని నింపకుండా చోద్యం చూస్తుంది ఫీల్డ్ స్టాఫ్ లేకపోవడంతో లైంగిక వేధింపులు, మిస్సింగ్ కేసులు, అక్రమ దత్తతలు పెరుగుతున్నాయని అధికారులు కూడా ఒప్పుకుంటున్నారు.రెండు జిల్లాల్లోనే నోటిఫికేషన్లు %-% మిగతా జిల్లాల్లో బ్యాన్ ఎందుకు?రాష్ట్రం అన్ని జిల్లాల్లో సిబ్బంది నియామకాలు బ్యాన్‌లో ఉన్నాయంటూ చెబుతుండగా,_ జిల్లాల్లో మాత్రం నోటిఫికేషన్లు జారీ చేసి నియామకాలు జరగడం వివాదాస్పదమైంది.అదే అనుమతులు మిగతా జిల్లాలకు ఎందుకు ఇవ్వడం లేదని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు గడువు ముగిసినా నియామకాలు లేవు ఉన్నవారు బాధ్యత లేకుండా వ్యవహారంఅనేక జిల్లాలలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) గడువు ముగిసి మూడు సంవత్సరాలు అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టలేదు.ఇంతలో గడువు ముగిసినా పదవిలో కొనసాగుతున్న కొందరు సి డబ్ల్యు సి సభ్యులు మా గడువు అయిపోయిందని చెప్పి బాధ్యత లేకుండా,కేసులను ఆలస్యపరుస్తూ, అనధికారికంగా వ్యవహరిస్తున్నారని పిల్లల రక్షణ విభాగానికి చెందిన సిబ్బంది ఆరోపిస్తున్నారు.ఇది పిల్లల కేసులపై తక్షణ నిర్ణయాలు తీసుకోబడకపోవడానికి ప్రధాన కారణంగా మారింది జీతాలు ఆగిపోవడంతో సేవలు నిల్ బాలరక్ష భవన్ డ్రైవర్లు, డిసిపియు చైల్డ్ లైన్, శిశుగృహాలు, బాలసదనాల సిబ్బందికి గత 5%-%6 నెలలుగా జీతాలు రావడం లేదు.దీని వలన సేవల నాణ్యత తీవ్రంగా పడిపోయింది. సిబ్బంది ఆర్థిక ఇబ్బందుల్లో పనిచేస్తుండడం వల్ల మానిటరింగ్, ఫాలో-అప్ పూర్తిగా దెబ్బతింది.పిల్లల రక్షణ వ్యవస్థలను పునరుద్ధరించాలని డిమాండ్ సఖి సెంటర్లను ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటామని ప్రకటించి కూడా సం కాలం అవుతున్న దీనికి సంబంధించి ఎటువంటి నిర్ణయం అమలు చేయకపోవడం పై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే అన్ని వ్యవస్థలూ సిబ్బంది లేక శూన్య స్థితికి చేరుకున్నాయని మానవహక్కుల సంఘాలు పేర్కొన్నాయి.ముఖ్యమంత్రి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి ఈ విషయం పై జోక్యం అవసరం ఉన్నది.రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల తరహాలోనే అన్ని జిల్లాల్లో ఖాళీలను వెంటనే నింపాలని, గడువు ముగిసిన సిడబ్ల్యుసి లను రద్దు చేసి కొత్త నియామకాలు చేయాలని,సిబ్బంది జీతాలు వెంటనే విడుదల చేయాలనిగౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కలను బాలహక్కుల సంస్థలు, కోరుతున్నారు.




## మధ్యాహ్న భోజన పథకం మెనూ ఛార్జీలు పెంచాలి వంట కార్మికుల డిమాండ్




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమింపజేశారు. పంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సమ్మెను నిలిపి రేపటి నుంచి వంటలను ప్రారంభించాలని ఏఐటీయూసీ విజ్ఞప్తి చేసింది. జిల్లా ద్వితీయ మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ,, 2001లో ఒక్క విద్యార్థికి 25 పైసలతో ప్రారంభమైన పథకానికి నేటికీ సరుకుల ధరలు 200% పెరిగినా, మెనూ చార్జీలు కేవలం 50% మాత్రమే పెంచినందున నాణ్యమైన భోజనం వండడం కష్టమైందన్నారు. ప్రతి విద్యార్థికి 25 రూపాయలు చెల్లించాలి లేదా వంట సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గుడ్డు ధరలో రోజు రోజుకీ రూపాయి%-%రెండు రూపాయల నష్టం, కేంద్రం కేవలం 600, రాష్ట్రం 2400 మాత్రమే వేతనం ఇవ్వడం వల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. మెనూ ఒత్తిళ్లు, పీడనలను నిలిపి వేయాలని, వేతనాలు పదివేలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న అల్పాహారం, పంట బిల్లులు, కోడిగుడ్డు బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. డిసెంబర్ చివరి వారంలో సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు వెళతామని హెచ్చరించారు. అనంతరం ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం27నవంబర్2025





## వివాహ కార్యక్రమానికి హాజరైన స్నేహితులు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ వివాహ కార్యక్రమానికి స్నేహితులు హాజరై, వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేస్తారు. సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలం రేవూరు గ్రామానికి చెందిన మధిర ఉమామహేశ్వర్ రెడ్డి ఉద్యోగం రీత్యా లండన్ లో స్థిరపడ్డారు. ఆయన వివాహం చింతలపాలెం మండలం దొండపాడు గ్రామం టిటిడి కళ్యాణం మండపంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి వివాహానికి స్నేహితులు హాజరై, వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఈ వివాహానికి మధురం ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యం, తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ మేళ్లచేర్వు మండలం అధ్యక్షులు కొమ్ము మహేష్, మేగడ సీతయ్య, యారకలపూడి కార్తీక్ , తిరుపతిరావు, నరేష్,వేణు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం. "ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు"





(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణనవంబర్26::చేర్యాల.న్యూస్::సుబ్రహ్మణ్య షష్టి పురస్కరించుకుని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పండితులు దేశపతి చేతన్య శర్మ, ప్రహ్లాద్ వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అర్చన అభిషేక కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక వేదిక ద్వారా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అయ్యప్ప స్వాములు చేసిన భజన కార్యక్రమంతో ఆలయ ఆవరణ మారుమోగింది. మొదట సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో తీసుకరాగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. సాయంత్రం స్వామికి పట్టాభిషేకం నిర్వహించి సకీర్తన చేశారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.



## బూసా వారి వివాహ వేడుకలో పాల్గొన్న చైర్మన్ మువ్వా

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు
సత్తుపల్లిపట్టణం లో గాంధీనగర్ కు చెందిన బూసా మారేశ్వరరావు – శ్రీమతి కృష్ణవేణి (లేటు) దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని పెండ్లి కుమారుని ఆశీర్వదించిన డి%+×ఆజ% చైర్మన్ మువ్వా విజయబాబు గారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.



## సత్తుపల్లిలో సిరి జ్యువెలరీస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు
సత్తుపల్లి పట్టణంలో కూసంపూడి శ్రీనివాసరావు గారు నూతనంగా ఏర్పాటు చేసిన సిరి జ్యువెలరీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామేశ్వరరావు, కూసంపూడి రామారావు, మల్లూరు అంకంరాజు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, కొప్పుల అప్పారావు తదితరులున్నారు.




## దీక్షా దివస్ విజయవంతం చేయాలని సమావేశం

కుత్బుల్లాపూర్ నవంబర్ 26 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ లోని తెలంగాణ భవన్ లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమ విజయవంతంపై మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహాక సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రావు , ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి , పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి లు హాజరై దీక్షా దివస్ కార్యక్రమ నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాలతో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షత తొలగాలంటే కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధనకై బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన 29, నవంబర్ 2009 రోజు "దీక్షా దివస్" అని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న "దీక్షా దివస్" ప్రాముఖ్యతను నాయకులు, కార్యకర్తలు నేటి తరానికి తెలియజేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎవరి భిక్షో కాదని, అమరవీరుల త్యాగం, కేసీఆర్ మొక్కవోని దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ స్వీకరణ పక్రియ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఐరుగు పుల్లారావు మధిర ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో మరియు ఎమ్మార్వో లా ఆధ్వర్యంలో ఎలక్షన్ నోటిఫికేషన్ పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో రాళ్ళబండి రాంబాబు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.మధిర మండలంలో రేపటి నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లకు నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుంది.మధిర మండలంలో మొత్తం ఎనిమిది క్లస్టర్ల నుండి నామినేషన్లు స్వీకరించబడతాయని నామినేషన్ వేసే వ్యక్తులు స్వయానా నామినేషన్ దాఖలు చేయాలని ఏ ఇతరుల నుండి నామినేషన్లు స్వీకరించబడవని అన్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి నిబంధనలకు లోబడి కొత్త ఎకౌంటును ఓపెన్ చేసి ఆ అకౌంట్ డీటెయిల్స్ అఫిడవిట్ నామినేషన్ అప్లికేషన్ పూర్తిగా పూర్తి చేయాలి.సర్పంచి పోటీ చేసే జనరల్ కేటగిరీకి సంబంధించి 2000, ఎస్సీ, ఎస్టీ, బీసీ 1000 రూపాయలు, వార్డు మెంబర్ కు పోటీ చేసేవారు జనరల్ కేటగిరి 500 ఎస్సీ ఎస్టీ బీసీ 250 రూపాయలు నామినేషన్ రోజే చెల్లించాలిఅని అన్నారు.



## తల్లమడ లో వేంపాటి వారి వివాహ వేడుకలోపాల్గొన్నమాజీఎమ్మెల్యేసండ్ర

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు సత్తుపల్లి మండలం తల్లమడ గ్రామానికి చెందిన వేంపాటి లక్ష్మీ నారాయణ - లక్ష్మి దంపతుల కుమారుడు తరుణ్ చౌదరి వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు. వీరితో పాటు మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామేశ్వరరావు, మోరంపూడి ప్రభాకర్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మండలపు కిషోర్, బొంతు చంద్రశేఖర్, తరులున్నారు.



## ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ ఏర్పాట్లు

పర్యవేక్షించిన పర్సనల్ జీఎంలు ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 26/ కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరం (2025–26) కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ను కొత్తగూడెం ఏరియాలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో, టోర్నమెంట్ నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు బుధవారం (26.11.2025) ఉన్నతాధికారులు పర్యటించారు.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశాల మేరకు, రుద్రంపూర్ కాలనీలోని ప్రాకాసర్ జయశంకర్ స్టేడియంను, అలాగే క్రీడాకారుల వసతి కోసం ఏర్పాటు చేసిన గృహాలను అధికారులు పరిశీలించారు.ఈ పరిశీలనలో జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జీ.వి. కిరణ్ కుమార్ మరియు జీఎం పర్సనల్ (ఈఈ సెల్ %c% ఆర్.సి) ఎజెఎం మురళీధర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్సనల్ జీఎంలు మాట్లాడుతూ, కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్ నిర్మాణం, స్టేజ్ ప్రిపరేషన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ క్రీడా పోటీలు నవంబర్ 28, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు జరుగుతాయని, కాబట్టి ఏమాత్రం నిర్లక్ష్యం లేదా జాప్యం లేకుండా, ప్రత్యేక శ్రద్ధతో పనులు పూర్తి చేయాలన్నారు."వివిధ కమిటీలుగా ఏర్పడి కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయడం ద్వారా, భవిష్యత్లో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను మళ్ళీ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించేందుకు అనుమతులు పొందేలా కృషి చేయాలి" అని అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంరి.పాస్పెల్, స్పోర్ట్స్ సూపర్వైజర్లు జాన్ వెస్లీ, సిహెచ్. అశోక్, పరసా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి లకు ఆదేశించారు.గ్రౌండ్ ప్రిపరేషన్ పనుల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని స్పోర్ట్స్ సూపర్వైజర్లకు ప్రత్యేకంగా సూచించారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ జీఎంలతో పాటు డిజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, సీనియర్ పిఓ మతిన్, డివై ఎస్ఈ (సివిల్) కే. రాజా రామ రావు, ఇతర క్రీడా నిర్వాహకులు బి. భీమడు (కోఆర్డినేటర్), బి. వెంకటేశ్వర్లు (స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్), మరియు స్పోర్ట్స్ ఆర్గనైజర్లు సిహెచ్.సాగర్, కే. శ్రీనివాస్ రెడ్డి, ఎస్. కే గులాం గౌస్ మరియు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ నిరసన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/26బూర్గంపహాడ్ మండలం. సారపాక లోని ఐ టి సి పి ఎస్ పి డి కర్మాగారంలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఐటిసి పిఎస్పీడీ ప్రధాన గేటు ముందు జీవో కాపీలను తగల పెడుతూ నిరసన తెలియజేశారు తదనంతరం కార్మికుల సోదరులందరూ నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో అన్ని ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొని ప్రసంగించారు ఐఎన్టియుసి అధ్యక్షులు గోనే రామారావు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న విధానాలను ఖండించాలని, ఇటీవల తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు వలన కార్మికులు నష్టపోతారని దీనికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఈరోజు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు అందులో భాగంగానే ఈరోజు ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాల వలన ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 10 నుంచి 12 గంటలలో పనిచేయవలసి వస్తుందని అదేవిధంగా ఉద్యోగ భద్రత కోల్పోతారని అన్నారు. ట్రేడ్ యూనియన్లకు ఎటువంటి హక్కులు లేకుండా కార్పొరేట్ కు పెద్దపీట వేస్తూ కార్మికుల నష్టం చేకూర్చే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకొస్తుందన్నారు. ఈ చట్టాలను వెంటనే రద్దు పరుస్తూ కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు సాని కొమ్ము శంకర్ రెడ్డి. సింగమనేని ప్రసాద్. వెంకటేశ్వర్లు. జీవన్ రెడ్డి. షేక్ అబ్దుల్ సలీం. కాంట్రాక్ట్ కార్మిక నాయకులు పాషకార్మికులు తదా?

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గ్రామస్తుల,ఆధ్వర్యంలో ఘనంగా నూతన




నవగ్రహా విగ్రహాలప్రతిష్టరామాపురంగ్రామప్రజలుప్రజాగొంతుకజిల్లాప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబగద్వాలజిల్లా.జోగులాంబ,గద్వాలజిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీవయరామలింగేశ్వరస్వామిదేవాలయంనందుపూజారులురవిశాస్త్రి,శ్రీకాంతఆచారిల,ఆధ్వర్యంలోముందుగామంటపపూజ,జయాదిహెూమం,యంత్రప్రతిష్టాపన, కార్యక్రమమంనిర్వహించినఅనంతరంగ్రామస్తులు,భజనమండలి,పురప్రముఖుల,గ్రామపెద్దల సహకారంతోపూజాకార్యక్రమాలునిర్వహించి,నూతననవగ్రహవిగ్రహాలనుప్రతిష్టించి,కార్యక్రవాన్ని,ఘనంగానిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి మహా మంగళ హారతి నిర్వహించి పూజారి రవిశాస్త్రి,శ్రీకాంతాచారి చేతులమీదుగాభక్తులకుతీర్ధప్రసాద వితరణ చేశారు.అనంతరంగ్రామప్రజలకుఅన్నప్రసాదకార్యక్రమంఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామ ప్రజలుపెద్దఎత్తునపాల్గొన్నారు.



# దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని దేవాలయ ఛైర్మన్ పన్నాల రాజిరెడ్డి తెలిపారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం కట్టిన దేవాలయం ప్రహరీ గోడ శిథిలావస్థకు వచ్చినందున దేవాల కమిటీ వారు మరియు గ్రామ ప్రజల నిర్ణయం ప్రకారం శిథిలావస్థకు వచ్చినటువంటి పాత గోడను తీసివేసి నూతన ప్రహరీ గోడ నిర్మాణానికి పనులను ప్రారంభించడం జరిగిందని దేవాలయం చైర్మన్ రాజిరెడ్డి తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ బడుగు ప్రజాపతి,మాజీ చైర్మన్ సురుగు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య బొమ్మ సాలయ్య,సత్తిరెడ్డి,పులిగిల్ల రామచారి,బొంగు సాయి,పినింటి జంగారెడ్డి,పనుమటి బాల్ రెడ్డి,మల్లారెడ్డి,బాలబ్రహ్మ చారి, కోయిగూర రాజేష్,బొమ్మ రాములు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందాలంటే నూతనంగా ఆలోచించాలి-కలెక్టర్ దీపక్ కుమార్



భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలంటే నూతనంగా ఆలోచించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్ ఫోర్డ్ పాఠశాలలో నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అధికారులు, పాఠశాల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ రంగం రోజురోజుకి అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో నూతన ఆలోచనల ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. నూతన ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందని, విద్యార్థులను సాంకేతికత వైపుగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం అంతా ఆధునిక సాంకేతికతవైపు నడుస్తుందని, విద్యార్థులు సైన్స్ లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని, నిరుత్సాహపడకుండా ఏకాగ్రతతో అభ్యసించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు పోలీస్ స్టేషన్లను సందర్శించిన

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్

సమస్యత్మక ప్రాంతాలపై దృష్టి పెట్టాలి- ఎస్పీ ప్రజా గొంతుక /కేసముద్రం /నవంబర్ /26 మొదట కేసముద్రం సందర్శనలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరల గురించి యూ.ఐ,పెండింగ్ కేసులు, మర్డర్ కేసులు, దొంగతనాలు ఇతర వివరాలు ఎస్.ఐ క్రాంతి కిరణ్ ను ఆరతీశారు. బౌగోలిక మ్యాప్ ద్వారా మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి అని వివరాలు తెలుసుకున్నారు. సమస్యత్మక గ్రామాల గురించి అడిగి శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా చూసుకోవాలని అన్నారు.గ్రామపంచాయితీ ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాల వివరాలు వాటి పనితీరు తెలుసుకున్నారు. ఇనుగుర్తి సరిహద్దు చెక్ పోస్ట్ వివరాలు అడిగారు. కొత్తగా ఏర్పడిన పోలీస్ స్టేషన్ కాబట్టి ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహిస్తు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారు. నెల్లికుదురు పోలీస్ స్టేషన్ సందర్శించి ఎన్నికల సమయంలో సమస్యలు, సమస్యత్మక ప్రాంతాల పై ద్రుష్టి సారించాలన్నారు. సిబ్బందితో మాట్లాడి వారికీ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ద వాహించాలని అన్నారు.వారి వెంట కేసముద్రం సీఐ సత్యనారాయణ, కేసముద్రం ఎస్.ఐ క్రాంతి కిరణ్, ఇనుగుర్తి ఎస్.ఐ కరుణాకర్, నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ జేఏసీ ఆగ్రహ జ్వాలలు ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు బుధవారం పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి అనేక బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉషక్క మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గతంలో బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ సహా అన్ని పక్షాలు మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలు, షాపుల మూసివేతల వరకు చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన తర్వాత, ఇప్పుడు మాత్రం ఆ ఆశలను ప్రభుత్వాలు వమ్ము చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు.జీవో 9ని రద్దుచేసి జీవో 46ను తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్లను నిర్వీర్యం చేయడం తీవ్రమైన అన్యాయం అని, చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను బలి చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు మొండితనాన్ని విడిచిపెట్టి బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు అమలు చేయాలని ఉషక్క డిమాండ్ చేశారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్



భీమారం మండల ప్రజా గొంతుకు ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ 50 రూపాయల కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిట్టలగూడెంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్, అధ్యాపకులు మస్న వేణుగోపాల్, బజ్జూరి గోవర్ధన్, బోడ వెంకన్న, అతియా అంజుమ్, సమీనా సుల్తానా, సిబ్బంది నక్కల రాజు, మర్రెడ్డి శ్రీలత, అబ్దుల్ కరీం, రాములు, ఖాజా పాషా, పాల్గొన్నారు.



# అమల్లోకి వచ్చిన గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్

వెంకటాపురం, నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, లోని గ్రామపంచాయతీ ఎన్నికల ప్రకటనతో పాటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో మండల వ్యాప్తంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు కట్టే ప్రక్రియ ప్రారంభమైంది. బుధవారం ఉదయం వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యదర్శి జి. ప్రవీణ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది అంబేద్కర్ సెంటర్, వేపచెట్టు సెంటర్, ప్రధాన మార్కెట్ సెంటర్లలో ఉన్న స్వర్గీయ రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు కట్టారు. అలాగే రాజకీయ పార్టీల జెండాలు, తోరణాలు తొలగించారు. గైడ్లైన్లను ఉల్లంఘించినట్లయితే ఎన్నికల కోడ్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

RNI:TGTEL/25/A1632
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం27నవంబర్2025

# క్యాబినెట్ నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని తప్పించాలి



పద్మశాలి యువజన విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దోర్నాల గజేందర్ నేత చౌటుప్పల్ న్యూస్ '(ప్రజా గొంతుక) నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి నుంచి పున్న కైలాస్ ని తొలగించాలనడం కాదు రాష్ట్ర క్యాబినెట్ నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని తప్పించాలని పద్మశాలి యువజన విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దోర్నాల గజేందర్ నేత డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో ఓయూ విద్యార్థి ఉద్యమ జేఏసీ ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించి విద్యార్థి జేఏసీ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపే దానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ మునుగోడు టికెట్టు ఆశించినప్పటికీ,రాకపోయి నప్పటికీ నిరాశ చెందకుండా పార్టీ నిర్ణయం కట్టుబడి పని చేస్తున్న వ్యక్తి పున్న కైలాష్ నేత.ఐదుసార్లు నల్గొండ ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా పదవులు అనుభవించి ఒక బీసీ పద్మశాలి చేనేత సామాజిక వర్గానికి చెందినటువంటి వ్యక్తికి డిసిసి అధ్యక్ష పదవి వస్తే ఓర్వలేక మాట్లాడడం ఆయన స్థాయికి తగదని పీసీసీ అధ్యక్షుని అవమానం చేసి స్థాయిలో ముఖ్యమంత్రికి ఏఐసీసీ నాయకులకు ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసం అని, పిసిసి అధ్యక్షుడు బిసి అయినందు ఆయనకు ఫిర్యాదు చేయకుండా ఆయనను కూడా అవమానించినట్లే అవుతుందని పిసిసి అధ్యక్షుడు తో పాటు చేనేత సామాజిక వర్గానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిషారత్తుగా క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఆలస్యం చేయకుండా తక్షణమే ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా చేనేత సామాజిక వర్గానికి చెందిన ప్రజలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేయడంతో పాటు ఆయనకి పర్యటనలు కూడా అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6వ ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ నవంబర్ 26 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ న్యూ శివాలయ నగర్ లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన బొంగునూరి కిషోర్ రెడ్డి ఫౌండేషన్. ఈ సందర్భంగాకుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా పేద మధ్య తరగతి ప్రజలు ఉండే ప్రాంతం కాబట్టి ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో మేలు చేస్తాయని తెలియజేశారు.బికెఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలను ప్రజల నుండి మంచి ఆదరణ లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మా బికెఆర్ ఫౌండేషన్ తరఫున ప్రజలకు మరెన్నో సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరుష శైలం యాదవ్, నరసింహారెడ్డి, సాయి యాదవ్, జగన్ ముదిరాజ్, రచ్చ నాయక్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మౌనిష్ యాదవ్ డివిజన్ యూత్ అధ్యక్షులు శివతేజ, సందీప్ రెడ్డి, నాని, నరేష్, మహేష్,సమీర్, హరీష్, హరిదాస్, వెంకన్న, శ్రీనివాస్ కాలనీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల తరగతి గదులు మంచినీటి సమస్యను తీరుస్తా.... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:26నల్గొండ పట్టణ పరిధిలోని కతాల్ గూడలో ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చాంద్ బిని పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తరగతుల గదుల సమస్య, మంచినీటి సమస్య ఉందని ఆమె మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే మంత్రి స్పందించి పాఠశాలకు రెండు



తరగతి గదులను మంజూరు చేయిస్తున్నట్లు ప్రకటించి వెంటనే శంకుస్థాపన చేశారు. మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దండంపల్లి వెంకన్న దాసరి శంకర్ వెంకట్ రెడ్డి దండంపల్లి పరశురాం దాసరి విజయ్ కంపల్లి కృష్ణ , జానీ సయ్యద్ శివ సాయి చరణ్ పాఠశాల ప్రిన్సిపాల్ చాంద్ బి సిబ్బంది పాల్గొన్నారు

# శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె.రంగారెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 26)సూర్యాపేట:శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె.రంగారెడ్డి అన్నారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా 23వ మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డు నుంచి చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బిగిపిడికి జెండాను జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి జెండాను ఎగరవేసి అనంతరం ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోశబోయిన కిరణ్ కుమార్ ప్రవేశపెట్టారు. చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అధ్యక్షత వహించగా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే రంగారెడ్డి,పి.డి.ఎస్.యూ జాతీయ నాయకుడు పి.మహేష్,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, పి.డి.ఎస్.యూ పూర్వ అధ్యక్షులు గంట నాగయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పి.డి.ఎస్.యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడిత,తాడిత ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని,శాస్త్రీయ విద్యా సాధనకై, అందరికీ సమానమైన విద్యను అందించాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని. ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను,మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని అన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా నిలిచింది ఈ క్రమంలో ప్రభుత్వ నిర్బంధంలో అనేకమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను ఈ సమాజం కోసం అర్పించారు వారిలో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి,వీరన్న,యాదాల మల్లారెడ్డి వీరందరూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమాజంలో అందరికీ సమానమైన విద్య,అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు వారి ఆశయ సాధనలో విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్మించాలని అన్నారు.అనంతరం జిల్లా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది. ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్మిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి భరత్, జిల్లా నాయకులు రాకేష్,సాయి,వినయ్,నవీన్,పవన్, శ్రీధర్ అఖిల్, రాము, లెనిన్ , విక్రమ్ వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.




# "నిరూపించు హరీష్ రావూ.., లేకపోతే రాజకీయాల నుంచితప్పుకొమ్మనిఎమ్మెల్యేసవాల్!"



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఐరుకుల్ల వీరేశం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ %అ% బి గెస్ట్ హౌస్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తీవ్ర స్థాయిలో బీఆర్ఎస్పై విమర్శలు గుప్పించారు. సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్రెడ్డి, వొడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, కరీంనగర్ నుంచి మంథని%-%ముత్తారం వరకు నిర్మించిన ఎనిమిది చెక్డ్యాంలు నాణ్యతలేమితో వరుసగా కూలిపోతుంటే, బాధ్యత బీఆర్ఎస్ నాయకులదే కానీ కాంగ్రెస్పై అభియోగాలు మోపడం సిగ్గుచేటు అన్నారు. చెక్డ్యాముల డిజైన్, కాంట్రాక్టుల పిలుపు, నిర్మాణం అన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టినవే, అవే ఇప్పుడు కూలిపోతే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.2020లోనే గుంపుల%-%తనుగుల మధ్య ఉన్న డ్యామ్ మొదట కూలిపోయిందని, ఆ సమయంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్రావు కాదని గుర్తుచేశారు. రైతుల కోసం కాదు, ఇసుక మాఫియాకు లాభాలు చేకూర్చేందుకే చెక్డ్యాములు కట్టారని, శ్రీరాంపూర్ మిర్జాంపేట, రుప నారాయణపేట, వీణవంక, మడక, మల్లారెడ్డిపల్లె, గట్టేపల్లి, నీరుకుల్ల, గొల్లపల్లి, ముత్తారం ఖమ్మంపల్లి సహా అనేక డ్యాములు ఇదే కారణంగా కూలిపోయాయని తెలిపారు.సిరిసిల్లలో దళితులపై దాడులు చేసి ఇసుకను దోచుకున్నది హరీష్రావు కుటుంబమేనని ఆరోపించారు. కాళేశ్వరం "అద్భుతం" అని చెప్పుకున్న హరీష్ ఇప్పుడు టూరిజం ప్లాంట్ పేరిట కట్టిన నిర్మాణం కూలిపోయినా సమాధానం చెప్పలేకపోతున్నారని విమర్శించారు. చెక్డ్యామ్ పేల్చివేశారనే ఆరోపణను నిరూపించమని, లేనిపక్షంలో హరీష్రావు రాజకీయాలకు విరమించాలని సవాల్ విసిరారు. 2009%-%14లో తాను నిర్మించిన గంగారం చెక్డ్యామ్ ఇప్పటికీ అటూటునూ ఉందని గుర్తుచేశారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలన ప్రజలకు ఏమి చేయలేదని, ప్రజలు అంతా గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్పై కర్ర కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ సమావేశంలో అనేక కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కాపాస్ కిసాన్ యాప్ నురైతులుసద్వినియోగంచేసుకొని

పత్తిపంటనుఅధికధరలకువిక్రయించుకోండి.వ్యవసాయ విస్తరణ అధికారి సురేందర్ ప్రజాగొంతుకజిల్లాప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల.జోగులాంబగద్వాలజిల్లాలోని,శ్రీవరసిద్ధివినాయకకాటన్,మిల్లు,బాలాజీకాటన్,మిల్లుమరియుహరితకాటన్,మిల్లు యందు జరుగుతున్న పత్తి కొనుగోలు కొరకై స్లాట్,బుకింగ్,చేసుకొనుటకు గాను సిసిఐవారు గురువారం04 డిసెంబర్ 2025 న పత్తి పంటను అమ్ముకోవడానికి కపాస్ కిసాన్,యాప్,నందుస్లాట్,బుకింగ్,చేసుకొనుటకు గాను 27 నవంబర్ 2025 ఉదయం 8.30 గంటలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సిందిగావ్యవసాయ విస్తరణ అధికారి సురేందర్,రైతులకుతెలియజేశారు.

# సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరంలాంటిది....



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:26 సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు పి. వెంకటేశ్వర్లు అన్నారు.నల్గొండ జిల్లా అనుముల మండలం లోని కుపాస్ పలి గ్రామానికి చెందిన పెరుమాళ్ల వేణేశ్వరి మంజూరైన రూ.35 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం సహాయనిధి పథకం ఒక వరం లాంటిదని అన్నారు.



# రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

ఎస్ కే యం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ ప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 26)సూర్యాపేట: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఎస్ కే యం జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, కంబాలపల్లి శ్రీనివాస్, వరికుప్పల వెంకన్న అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి ప్రధాన రహదారులలో మోటార్ సైకిల్ ర్యాలీ వాణిజ్య భవన్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని కోరారు. విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కోరారు. స్మార్ట్ మీటర్లు పెట్టవద్దన్నారు. విద్యుత్ బిల్లును రద్దు చేయాలన్నారు. గృహానికి 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించాలన్నారు. అమెరికా 50 శాతం సుంకాన్ని విధించడానికి వ్యతిరేకించకపోవాలన్నారు. పత్తి, పాడి పరిశ్రమల లో స్వేచ్ఛ వాణిజ్యం వద్దన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి, రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తామని ప్రకటించిన లేబర్ కోడ్ ల ను వెంటనేఉపసంహరించుకోవాలన్నారు. ఎస్ కే యం జిల్లా కన్వీనర్ బొద్దు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్ లు నల్లెడ మాధవరెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెళ్లి సైదులు, మేకల శ్రీనివాస్, ఆవుల నాగరాజు, నారా బోయిన వెంకట్ యాదవ్, పోటు లక్ష్మయ్య, కందాల శంకర్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు కునుకుంట్ల సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కో లిశెట్టి యాదగిరిరావు, కోట గోపి,గుగులోతు రాజారాం, కొప్పుల రజిత, దండ వెంకటరెడ్డి, మండది రామ్ రెడ్డి, ఫులుసు సత్యం, నల్ల మేకల అంజయ్య, పోషణ బోయిన హుస్సేన్, పల్లె వెంకటరెడ్డి,ఖమ్మంపాటి రాము,ఎండి పాషా, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి,డికొండ శ్రీనివాస్, కుసు సైదులు,రెడ్డి మల్ల శ్రీనివాస్, నర్సక్క, ఉదయగిరి, అలుగుబెల్లి వెంకటరెడ్డి, జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, షేక్ నజీర్, ఏపూరి సోమన్న, ఎర్ర ఉమేష్, బొల్లె వెంకన్న, నల్గొండ నాగయ్య, పోరెల్ల దశరథ, కంచర్ల నర్సక్క, కనకయ్య, వీరా నాయక్, రామాచారి, వెంకన్న, శ్రీను , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి.. ఇద్దరు యువకుల అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్-కమ్-కండక్టర్ చీకటి వెంకటయ్యపై దాడి చేసిన ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్తున్న బస్సులో స్టేజీ వద్ద దిగమని సూచించినందుకు దొంతి రాంరెడ్డి, దొంతి లక్ష్మారెడ్డిలు మద్యం మత్తులో దాడికి పాల్పడ్డారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వివరించారు.



## తపస్ అచ్చంపేట డివిజన్ లో ఏకగ్రీవ ఎన్నికలు

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) పరిధిలోని ఐదు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఎన్నికలు బుధవారం సాయంత్రం అచ్చంపేటలోని వనవాసి సేవా ప్రకల్ప ఆవాసంలో నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు.ఎన్నికల్లోఅచ్చంపేట మండలం అధ్యక్షులుగా గోవర్ధన్ (పీ.ఎస్. నడింపల్లి), ప్రధాన కార్యదర్శిగా శివ (యూ.పీ.ఎస్. చౌటపల్లి)అమ్రాబాద్ మండలం అధ్యక్షులుగా భరత్ (పీ.ఎస్. జంగంరెడ్డిపల్లి), ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ (యూ.పీ.ఎస్. వెంకటేశ్వర్లబావి),బల్మూర్ మండలం అధ్యక్షులుగా రమేష్ రాథోడ్ (పీ.ఎస్. బల్మూర్), ప్రధాన కార్యదర్శిగా లోకేష్ (పీ.ఎస్. గోదల్) లింగాల మండలం అధ్యక్షులుగా సతీష్ కుమార్ (యూ.పీ.ఎస్. చెన్నంపల్లి), ప్రధాన కార్యదర్శిగా మంద రమేష్ (జెడ్‌పీహెచ్ఎస్, లింగాల)ఉప్పునుంతల మండలం అధ్యక్షులుగా రాజేష్ (పీ.ఎస్. కంసానిపల్లి), ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ (పీ.ఎస్. పెద్దాపూర్) ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తపస్ విద్యారంగ సమస్యలపై పోరాడుతూనే విద్యార్థుల్లో జాతీయ భావనతో పాటు నైతిక విలువలు పెంపొందించే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులందరికీ ఆయన అభినందనలు తెలియజేస్తూ సంఘ అభివృద్ధికి కలిసి పనిచేయాలని కోరారు. ఈ ఎన్నికలకు జిల్లా ఎన్నికల పరిశీలకులుగా బాలరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తపస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి కలెక్టర్ శ్రీ హర్ష ఆదేశాలు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా అంతర్గాం, పాలకుర్తి, ధర్మారం మండలాలు మరియు రామగుండం నగర పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్‌పీడీసీఎల్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖలు చేపట్టిన పనులను నిర్ణీత వ్యవధిలో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. రాబోయే గోలివాడ%-%గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు.రామగుండంలో నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రి పురోగతిని వివరాలు సమీక్షించిన కలెక్టర్, పనులను నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ఈఈ ఆర్అండ్‌బీ భావ్‌సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండలఇంచార్జ్‌గాకడ్తాలయాదగిరి



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ పట్టణానికి చెందిన కడ్తాల యాదగిరి ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల ఇంచార్జీ గా,నియామకం అయ్యారు.యాదగిరి మాట్లాడుతూ నన్ను నియామకం చేసిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్,రాష్ట్ర యువ నాయకులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర సౌత్ సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్ ,ఇట్టి ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## వివాహ వేడుకలో పాల్గొన్న, చైర్మన్ మువ్వ విజయ్ బాబు.



సత్తుపల్లి నవంబర్ 26, ప్రజా గొంతుకు న్యూస్: బూసా వారి వివాహ వేడుకలో పాల్గొన్న, చైర్మన్ మువ్వా విజయ్ బాబు.సత్తుపల్లి పట్టణం లో గాంధీనగర్ కు చెందిన బూసా మారేశ్వరరావు. శ్రీమతి కృష్ణవేణి (లేటు) దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని పెండ్లి కుమారుని ఆశీర్వదించిన, చైర్మన్ మువ్వా విజయబాబు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.



## ఉచిత చేప పిల్లల పంపిణీ

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్: ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత చేప పిల్లలను మండలంలోని శామీర్పేట గ్రామంలో ఊర చెరువులో వదలడం జరిగింది.ఈ కుల పెద్దమనిషి చేర్యాల సత్యనారాయణ,కన్నె వెల్లి మనోహర్ బాబు,రామకృష్ణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ నిమ్మల స్వామి ముదిరాజ్ మరియు సొసైటీ ఉపాధ్యక్షులు గువ్వల ఉప్పలయ్య,డైరెక్టర్లు సభ్యులు భాస్కర్,గువ్వల పోచయ్య,కొలిపాక మల్లేశం గుర్రాల రాజు మరియు మత్స్య పారిశ్రామిక మహిళా సొసైటీ కార్యదర్శి పిట్టల మమత,సభ్యులు గుర్రాల లత,గుర్రాల లలిత ఏదు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.







## నూతన వధూవరులను ఆశీర్వదించినటిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ప్రసార కార్యదర్శి తెల్లూరి రమేష్ విష్ణుకుమారీ దంపతుల కుమార్తె గౌతమి సాయికుమార్ మరియు అంతోటి వెంకటేశ్వర్లుమాణిక్యమ్మ దంపతుల కుమారుడు నాగేశ్వరరావు అనిత వివాహ మహోత్సవ కార్యక్రమానికి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు బోనకల్ మాజీ జడ్పీటిసి భానోత్ కొండ వారి సతీమణి జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ నరసింహులు మోర్ల స్వామి అంతోటి ఆదినారాయణ వేటూరి పవన్ దాసరి శ్రీను అంతోటి శ్రీను అంతోటి తిరుపతిరావు భానోత్ లక్ష్మి నారపోగు వినయ్ ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ మండల ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాగొంతుక ప్రతినిధి/నర్మెట్ట: కొమురవెల్లి దేవస్థానం నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ గా నియమితులైన గంగం నరసింహారెడ్డి కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.త్వరలో జరగబోయే శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కళ్యాణం జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్మెట్ట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నునావత్ రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నవీన్ నాయక్, మరియు స్థానిక గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసిన డీసీపీ



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను డీసీపీ భూక్యా రామ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా శాంతిభద్రతలు, న్యూ ఇయర్ నేపథ్యంలో పోలీస్ అమలు ప్రణాళికలు, ట్రాఫిక్ నియంత్రణ, చట్టవ్యవస్థ బలోపేతంపై ఇద్దరు అధికాధికారులు చర్చించారు. ప్రజలకు వేగవంతమైన సేవలు, శాఖల మధ్య సమన్వయంతో సమస్యలు పరిష్కరించేందుకు కలిసి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని విభాగాలు సమర్థవంతంగా వ్యవహరించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని డీసీపీ తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్న పబ్బు రాజుగౌడ్



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో కంచర్ల మధుసూదన్ రెడ్డి నూతన ఇంటి గృహప్రవేశం సందర్భంగా కంచర్ల మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు విచ్చేసి గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొని కంచర్ల మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డీ.గౌస్ ఖాన్ , ఈడుదుల హరి ప్రసాద్ , కంచర్ల అశ్విన్ రెడ్డి , ఈడుదుల మస్తాన్ బాబు , దౌడి వెంకటేష్ ,కంచర్ల క్రిష్ణరెడ్డి ,దేప శ్యాంసుందర్ , దౌడి రాజేష్ ,పెంబళ్ల శ్రీకాంత్ , కంచర్ల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మ్కా బుక్ ఆఫ్ రికార్డు లో జనగామ జిల్లా టైక్వాండో విద్యార్థులకు చోటు




ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన విజన్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ కిక్స్ చాలెంజ్ నిర్వహించడం జరిగింది.ఇందులో సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.గతంలో నమోదైన రికార్డును బద్దలు కొట్టారు.గతంలో 7,86,000 కిక్స్ ఉన్న రికార్డుని బ్రేక్ చేసి కొత్తగా 8,56,400 కిక్స్ నమోదు చేసి ప్రపంచ రికార్డు సాధించారు.ముఖ్యఅతిథిగా 25 టైమ్స్ గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్ టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి పాల్గొని రికార్డు చేస్తున్న విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియజేశారు.టైక్వాండో మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు జనగామలో ఇండివిజువల్ వరల్డ్ రికార్డ్స్ చాలా చేశాము.ఈసారి గ్రూప్ రికార్డు చేయడం జరిగింది.హైదరాబాద్ లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు లో మాకు అవకాశం కల్పించిన మాస్టర్ విట్టల్ కి ధన్యవాదాలు అని తెలియజేశారు.జనగామ కు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ పాల్గొని రికార్డులో పేరు నమోదు చేసుకున్నారు.పాల్గొన్నవారిలోమాస్టర్ ఎండి.అబ్బాస్,బానోతు రుద్ర,సిహెచ్ అనూష,మెరుగు క్రాంతి కుమార్,ఎండి.అబ్రార్ ఆన్సర్,బానోతు సంతోష్ కుమార్,మనహ ఉల్జియా, మహెక్ ఉల్జియ,ఫరహానా,కొప్పుల దేవాన్ష్,పంగ సుప్రియ, శ్రీయాంశ్ ,దామెర రోహిత్, విశ్వనాథ్ శివాని,గొల్ల ఉదయ్ కిరణ్,బాశెట్టి వైవిగ్న పాల్గొని రికార్డు చేసి వాళ్ళ యొక్క పేరు రికార్డును నమోదు చేసుకున్నారు.మాకు సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం27నవంబర్2025

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



జగిత్యాల జిల్లా నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ శతబ్దాల రాచపుండు అంటరానితనం, అస్పృశ్యత పై బడుగు బలహీన వర్గాలు స్వతంత్రం పొందిన రోజు రాజ్యాంగ దినోత్సవం అని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్, డిక్కీ జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తహసీలు చౌరస్తాలోని డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళ్లు అర్పించాలని కోరారు. అంబేద్కర్ తన అనుభవాల నుంచి గొప్ప గొప్ప చదువులు, న్యాయ శాస్త్రంలో కోవిధుడుగా పేరు సంపాదించారని అన్నారు. ఆనాటి రోజుల్లో అంబేద్కర్ విద్యనభ్యసించిన వారు భారత దేశంలో ఎవరు లేరు. బ్రిటిష్ వారు మీ రాజ్యాంగం మీరే రాసుకోండి అని సూచించినారు. ఈ నేపథ్యంలో ఆనాటి భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ తో ఎన్నో విషయాల్లో విబేధించినారు. ముఖ్యంగా పునా ఓడంబడిక కమ్యూనల్ అవార్డు రద్దు చేయుటకు జరిగిన పరిస్థితులు ఉన్నప్పటికీ వారికి తప్పనిసరిగా అంబేద్కర్ రాజ్యాంగం బాధ్యతలు స్వీకరించాల్సిందిగా భారత జాతీయ కాంగ్రెస్ నాయకుల అభ్యర్థనల మేరకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, రాజ్యాంగ సభలో క్లాజ్ వారీగా ఆర్టికల్స్ వారీగా సుదీర్ఘంగా చర్చించారు. ఆ సమయంలో అంబేద్కర్ ఒక న్యాయ కోవిడుదిగా, గొప్ప జ్ఞానిగా రాజ్యాంగ సభ అభివర్ణించిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ%శీ% అమల్లో ఉన్నన్ని రోజులు అంబేద్కర్ సజీవంగా అమరుడై ఉంటారని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే బడుగు బలహీన వర్గాలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగల్లో అభివృద్ధి సాధించాలని మున్సిపల్ కమీషనర్ స్పందన ఆకాంక్షించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ఆదేశిక సూత్రాల్లో భాగంగా రాజ్యాం బలహీన వర్గాల, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల విద్య మరియు ఆర్థిక ప్రయోజనాలను ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహించాలి. సామాజిక అన్యాయం మరియు దోపిడీ నుండి వారిని రక్షించాలి అని స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. అందుకే ప్రతి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు రూపకల్పన చేస్తారని అన్నారు. అంబేద్కర్ ఎంతో శ్రమకు ఓర్చి దేశ విదేశాలు తిరిగి అన్ని రాజ్యాంగంలను క్రోడికరించి భారత దేశ పరిస్థితులకు అనుగుణంగా అంశాలను చేర్చారని అన్నారు. భారత రాజ్యాంగం దళితులకు కల్పించిన హక్కులు, రిజర్వేషన్స్ పక్షపాతం లేకుండా అమలు జరుగాలని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు నకుమల్ల నారాయణ డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కుల ద్వారానే రాజకీయ పదవులు, ఉద్యోగాలు మహిళలు, బడుగు బలహీన వర్గాలు పొందుతున్నారని దుమల రాజకుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాయితి శ్రీనివాస్ జగిత్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు, ఆనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, చిత్తారి ప్రభాకర్ మాలమహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు,తోట జగన్ మాలమహానాడు అఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు,నకుమల్ల లక్ష్మినారాయణ న్యాయవాది, కూర్మాచలం ఉమామహేష్ న్యాయవాది, కంచి సురేష్ న్యాయవాది,దుమాల రాజ్ కుమార్ మాజీ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్, దుమాల గంగాధర్ దళిత సంఘాల జిల్లా నాయకులు,జక్కుల చంద్రయ్య, సంకె మహేష్, కాయితి కిషన్, రాగం రమేష్ నేటి కేసరి జిల్లా స్థాపర్, దేవేందర్ నాయక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్,రేగుంట గంగాధర్, సల్లూరి శోభన్ గౌడ్, దాసండ్ల కమలాకర్, కారాజుల అంజి,కాయిత శివ, నకుమల్ల నరేందర్,తదితరులు పాల్గొన్నారు.



## చట్టసభల్లో బట్రాజు కులస్తులకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్ నవంబర్ 26 ( ప్రజా గొంతుక ) భట్రాజు కులస్తులను చట్టసభలతో పాటు,బీసీ కార్పొరేషన్ లో సరైన ప్రాధాన్యత నిస్తూ తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంక్షేమ సంఘం తరఫున ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని భట్రాజు సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, గౌరవ అధ్యక్షులు చక్రాల రేవతి నంద్ భట్, ఫెడరేషన్ కమిటీ సలహాదారులు అంబటి రవీందర్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వ్యాసభట్టు నరేందర్ రాజు, అడ్వకేట్ సరికొండ శ్రీనాథ్ రాజు తో పాటు పలువురు సంఘ సభ్యులు కోరారు.ఈ మేరకు నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కు వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ.... ఫెడరేషన్ కులాలకు పాలకమండలి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మురళీధర్, బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్,సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్, తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బెల్లపు దుర్గారావు, కీర్తి యుగంధర్, గ్రేటర్ అధ్యక్ష కార్యదర్శులు బనాల శ్రీకాంత్ చారి,పులిరాజు అశోక్,బీసీ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం న్యాయవాదులకు అతిధులు అవార్డులు ప్రధానం చేశారు.

# ఘనంగా భారత రాజ్యాంగ అవతరణదినోత్సవ వేడుకలు

**రాజ్యాంగం మాకు దైవం లాంటిది మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం** ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/26 అశ్వాపురంలో మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం సెంటర్ నుంచి మండల కార్యాలయానికి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పాలాభిషేకం చేసి పూలదండలతో సత్కరించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చెట్టు సురేష్ మాట్లాడుతూ ఈ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దిశ దశ తెలియజేసిందని భారత రాజ్యాంగం వల్ల ఈ భారత దేశంలో ఎస్సీ. ఎస్టి. బిసి. మైనార్టీ ప్రజల స్వేచ్ఛగా సమానత్వంగా జీవిస్తున్నారని అన్నారు. ఈ భారత దేశంలో రాజ్యాంగం



లేనప్పుడు దళితులు గిరిజనులు పరిస్థితి చాలా అత్యంత దారుణంగా ఉండేదని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రా శాక వారి జీవితంలో వెలుగులు వచ్చాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం గురించి తెలుసుకొని రాజ్యాంగాన్ని చదివిరాజ్యాంగం గురించి తెలుసుకొని రాజ్యాంగాన్ని చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని భవిష్యత్ తరాల కోసం పోరాటం చేయాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కొన్ని పార్టీలు వాళ్ళ అవసరం కోసం కొన్నిసార్లు సవరణలు చేశారని అది ముమ్మాటికి తప్పేనని అలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. జూపల్లి ధ్రువ కుమార్. దేవరాజ్ (హెచ్ డబ్ల్యు పి ఎం). బత్తుల అనిల్ కుమార్. చెట్టి మనోజ్. వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు




## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న, డాక్టర్:దయానంద్.

సత్తుపల్లి నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి మండలం. రామగోవిందాపురం గ్రామానికి చెందిన సయ్యద్ బషీర్, ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించి, గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## స్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్:దయానంద్.

సత్తుపల్లి నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్: సత్తుపల్లి పట్టణం.ఎన్టీఆర్ కాలనీ నందు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నందు సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా స్వామి వారి యొక్క కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండలంలో వైభవంగా గాయత్రి కలశం రథయాత్ర

జగిత్యాల జిల్లా నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని భీమ్ రాజ్ పల్లి, వెనుగుమట్ల, బొంకూర్, లోత్తునూర్,అబ్బాపురం,చిల్వాకోడూరు,గోవిందుపల్లి గ్రామంలో గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కలశ రథ యాత్ర శోభాయమానంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో ఎదురు వచ్చి కలశ రథానికి ఆహ్వానం పలికారు. గొల్లపల్లిలోని ముస్కు శామ్ సుందర్ రెడ్డి గార్డెన్ లో నవంబర్ 29,30 తేదీలలో 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్టు గ్రామస్తులకు తెలిపారు. యాగంలో పాల్గొనాలనుకునేవారు



సంప్రదాయ వస్త్రధారణలో రావాలని సూచించారు. యాగం అనంతరం ఉచిత ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. విశ్వశాంతి కోసం లోక కళ్యాణార్థం ఈ మహా యాగాన్ని అఖిల విశ్వ గాయత్రి పరివారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్, గాయత్రి పరివార నిర్వాహకులు కొక్కుల శివరాజం, బిజెపి సీనియర్ నేత ఏలేటి లింగారెడ్డి గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక

ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా శ్రీమతి నళిని శ్రీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1947 లో భారతదేశంలో భిన్న మతాలు, భిన్న సంస్కృతులు కుడిన మన దేశానికి ఒక దృఢమైన ప్రజాస్వామ్య బద్ధమైన ఒక రాజ్యాంగం కావాలని నిర్ణయించడం జరిగింది. భారత రాజ్యాంగ డ్రాఫ్టన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మరియు సమన్యాయం ప్రజలందరికీ సమాన హక్కులు మన రాజ్యాంగంలో పొందుపరిచా రు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1949 నవంబర్ 26వ తేదీన భారత ప్రభుత్వా వానికి రాజ్యాంగాన్ని అప్పగించారు. ఈ రోజునే రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1950 జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాము భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని గొప్పతనాన్ని మనం స్మరించుకోవాలి అని తెలియజే ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు అధ్యాపకులు జోనాతాన్ బాబు రాజేంద్ర కుమార్ లక్ష్మీకాంతం పద్మావతి రామకృష్ణ రమేష్ రాజేంద్ర ప్రియ కుమార్ రెడ్డి ఏ యూఎం కృష్ణ యు డి సీ మదర్ సాహెబ్ ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








### రాజ్యాంగ దినోత్సవం ఉత్సాహంగా

## అధికారులతో ప్రతిజ్ఞ చేసిన కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగంపై ప్రతిజ్ఞను అందరితో కలెక్టరు చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందిన రాజ్యాంగం అమూల్యమైనదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాజ్యాంగంలో 413 ఆర్టికల్స్, 13 షెడ్యూల్స్ ఉన్నాయని వివరించారు.బ్రిటిష్ వారు రెండు శతాబ్దాలకు పైగా పాలించిన తర్వాత మనకు లభించిన స్వాతంత్ర్యం అనంతరం, రాజ్యాంగ రచన కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి దాదాపు రెండు సంవత్సరాల పాటు చర్చలు జరిపి 1949 నవంబర్ 26న తుది రాజ్యాంగాన్ని ఆమోదించారని తెలిపారు.2015 నుంచే దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుతున్నామని, రాజ్యాంగ రూపకల్పనలో విద్యావేత్తలు, న్యాయనిపుణులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారని, రెండు సంవత్సరాలు 11 నెలలు 18 రోజులపాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్టింగ్ కమిటీ కృషితో మన రాజ్యాంగం రూపొందిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి%-%విభాగం సూపరింటెండెంట్ ప్రకాశ్, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట/గోరికొత్తపెల్లి (నవంబర్ 26) :గోరికొత్తపెల్లి మండలంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఈర్ల యాకుబాబు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణి చేశారు ఈకార్యక్రమంలో భాగంగా గోరుకొత్తపల్లి మండలం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈర్ల శ్యామ్ పుట్ట రవి ఈర్ల సురేష్,ఈర్ల రాంబాబు, ప్రేమాజీ నగేష్ మరియు జెడ్ పి హెచ్ ఎస్ గోరుకొత్తపల్లి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



### తాళ్ల పూస పెల్లి గ్రామంలో పిఎ సి ఎస్ కొనుగోలు

## కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి.

పెండింగ్ లో ఉన్న బోనస్ను రైతులకు వెంటనే చెల్లించాలి..లిప్రజాగొంతుక /కేసముద్రం/ నవంబర్ /26 కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలోని పిఎ సి ఎస్ కే సముద్రం కొనుగోలు కేంద్రాన్ని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు సందర్శించిన అనంతరం మాట్లాడుతూ కేసముద్రం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల రైతులు ధాన్యాన్ని తెచ్చి 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. మొన్నటి మొన్న ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగం ఎప్పుడు వర్షాలు పడతాయో అని ఆందోళన చెందుతున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే పిఎసిఎస్ కేసముద్రం వారు తాళ్లపూస పెల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని, పెండింగ్లో ఉన్న బోనోస్ను రైతులకు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రైతులు కాలేరు గోపయ్య గొట్టిపర్తి వెంకన్న పూసపాటి రాములు. రాజేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ - ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను,పోస్టర్లను వెంటనే తీసివేయాలి : జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్




గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తింపు పటిష్ట బందోబస్తు : ఎస్పీ అశోక్ కుమార్- మొదటి విడుతలో 7 మండలాలు, 122 గ్రామ పంచాయతీలు- రెండవ విడుతలో 7 మండలాలు, 144 గ్రామ పంచాయతీలు- మూడవ విడుతలో 6 మండలాలు,119 గ్రామ పంచాయతీలు ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 26 గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిప్యూటి ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ నిన్న సాయంత్రం ప్రెస్ రిలీజ్ చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను, పోస్టర్లను వెంటనే తీసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడుతలో కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాలు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్ పల్లి, వేములవాడ నియోజకవర్గంలోని 3 మండలాలు మేడిపల్లి, కథలాపూర్, భీమారంఫేజ్-1 లో మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రెండవ విడుతలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 జగిత్యాల, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, చొప్పదండి నియోజకవర్గంలో 2 మండలాలు మల్యాల, కొడిమ్యాలఫేజ్-2 లో 144 గ్రామలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14 న ఎన్నికల నిర్వహణ మూడవ విడుతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి లకు సంబంధించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫేజ్-3 లో 119 గ్రామంలోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికల నిర్వహణ 3 నుండి 4 గ్రామ పంచాయతీలకు కలిపి క్లస్టర్ల వారీగా ఒక ఆర్వో, ఏఆర్వోలను నియమించామని, ఇందుకు సంబంధించి ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 2,89,702 కాగా, మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు. మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు ఎన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## ఇరుముడి కార్యక్రమం లో,పాల్గొన, చైర్మన్ మువ్వా విజయ్ బాబు స్వామి

సత్తుపల్లి నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ :అక్కినేని నరేంద్ర స్వామి ఆహ్వానం మేరకు ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన, చైర్మన్ ముట్వావేంసూరు మండలం, భీమవరం గ్రామం లో అక్కినేని నరేంద్ర స్వామి ఆహ్వానం మేరకు వారి ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్న, చైర్మన్ ముట్వా విజయబాబు స్వామి.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొనడం జరిగినది.



## పాఠశాలల ఆకస్మిక తనిఖీ.

మనోహరాబాద్ 26నవంబర్(ప్రజా గొంతుక) రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాసరావు ఆకస్మికంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని పరీక్ష పత్రాలు,వివిధ విషయాల ప్రారంభ పరీక్ష పత్రాలు,ఏటిఎల్ డిజిటల్ లేబరేటరీలతో పాటు విద్యార్థుల,ఉపాధ్యాయుల హాజరు నమోదులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వారు ఉపాధ్యాయులకు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.పాఠశాల నిర్వహణ పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేసారు.రానున్న వార్షిక పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థుల జిపిఏ ఎక్కువగా వచ్చేటట్టు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటస్వామి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ,శ్రీనివాస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పలయ్య



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:బస్తీ దవాఖాన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య బుధవారం వివాహానికి హాజరై ఆశీర్వదించారు. మార్గం సుధా సోమ నర్సింహస్వామిల కుమార్తె సింధూర, హరిదాస్యపు పద్మ రవికుమార్ల కుమారుడు సంతోష్కుమార్ల వివాహం హనుమకొండ జిల్లాలో సంప్రదాయబద్ధంగా జరిగింది.విశేషమేమంటే వధువు తండ్రి మార్గం సోమనర్సయ్య మరియు వరుడు తల్లి పూర్వపు వరంగల్ జిల్లాలోని కొడకండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో 1986%-%87 బ్యాచ్లో కలిసి చదివిన క్లాస్మేట్లు. మూడు దశాబ్దాల తర్వాత వారి కుటుంబాల కలయికతో జరిగిన ఈ వివాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వివాహ వేడుకలో మంచినీళ్ల వెంకన్న, అనంతోజు నర్సయ్య, ఆలకుంట్ల రాములు, షీలా ఉపేందర్, తాడోజు వెంకటాచారి, అరుణ, ఉమా, కరుణ, ధనలక్ష్మి, నర్సయ్య, ఉమాదేవి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు..



## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని మాజీ సర్పంచ్ జక్క కొమరయ్య గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 26 నవంబర్ 2025.మాజీ ఎంపీపీ, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ తండ్రి జక్క కొమురయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు . ఆర్ఎస్ఎస్ స్టేట్ మాజీ డైరెక్టర్. మాజీ జడ్పిటిసి సొసైటీ చైర్మన్లు. సొసైటీ డైరెక్టర్లు.మండల కమిటీ సభ్యులు. మాజీ మండల ప్రజా ప్రతినిధులు. మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు. మాజీ వార్డ్ మెంబర్లు. అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు. గ్రామ నాయకులు. కార్యకర్తలు. పార్టీ నాయకులు. ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం27నవంబర్2025

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన పద్మశాలి ముద్దుబిడ్డలకు శుభాకాంక్షలురాపోలు వీరమోహన్



జగిత్యాల జిల్లా నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రంలో నూతనంగా పార్టీ జిల్లా అధ్యక్షులను నియమించిన దానిలో పద్మశాలి జాతికి చెందిన ముగ్గురికి అవకాశం కల్పించడం చాలా సంతోషం వేసిందని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాబోలు వీర మోహన్ అన్నారు 33 జిల్లాలలో మూడు జిల్లా అధ్యక్షులు వరుసగా పున్నకైలాస్ నేత నల్లగొండ, సంగీత శ్రీనివాసరావు రాజన్న సిరిసిల్ల, గాజంగి నందయ్య జగిత్యాల వీరికి రాష్ట్ర కమిటీ పక్షాన తెలంగాణ పద్మశాలి జాతి పక్షాన హృదయపూర్వక అభినందనలు శు భాకాంక్షలు తెలియజేస్తూ పద్మశాలి ముద్దుబిడ్డలకు పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ రాబోయే రోజుల్లో పద్మశాలి జాతికి రెండు ఎంపీ రాజ్యసభ ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వాలని కోరుతూ ఉన్నాము అలాగే కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు పద్మశాలి నాయకులు చాలామంది ఉన్నారు వారికి కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని కోరుతున్నాం.



# పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ప్రజా సమస్యలపై గళ మెత్తిన టిఆర్పీప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 26)సూర్యాపేట:పట్టణంలో నెలకొన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు వార్డులలో అధ్వానంగా రోడ్లు ఉన్నాయని తక్షణమే వాటిని పరిష్కరించాలని కోరుతూ సూర్యాపేట కోర్టు చౌరస్తా నుంచి కుడకుడ రోడ్డు వరకు టిఆర్పీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అస్తవ్యస్థంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. రెండుసార్లు మంత్రి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న జగదీశ్ రెడ్డి ఏనాడు రోడ్ల గురించి పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సూర్యాపేట రోడ్ల పరిస్థితి అద్వానంగా తయారైందని ఆక్షేపించారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ప్రజల్ని పట్టించుకునే నాథుడే లేడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. టి ఆర్ పి ఆధ్వర్యంలో పాదయాత్ర చేసుకుంటూ వస్తున్న సందర్భంలో పలువురు వ్యాపారులు సంఘీభావం తెలిపారని అన్నారు. ఈ దుమ్ము దూళి వలన శ్వాస కోస వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని,అండర్ డ్రైనేజీ పనుల కోసం రోడ్డు మధ్యలో గుంతలు తీసిన కాంట్రాక్టర్లు మట్టి పోయకుండా వదిలి వేయడం వల్ల ప్రజలు అందులో పడి కాళ్లు, చేతులు విరిగి ఇంటికే పరిమితమైన సందర్భాలు ఉన్నాయని ఇకనైనా ప్రభుత్వం రోడ్ల పరిస్థితిని పట్టించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్ల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, ఉప్పల మల్లయ్య, బొల్లె సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, బోడపట్ల మధు గౌడ్, పల్స నగేష్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ కు బట్రాజు

# కుల సంఘ సభ్యులకు అభ్యర్థణ



కుత్బుల్లాపూర్ నవంబర్ 26 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన భట్రాజు కులస్తులు మేడ్చల్ జిల్లా బట్రాజు సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో చట్టసభలతో పాటు,బీసీ కార్పొరేషన్ లో సరైన ప్రాధాన్యత నిస్తూ తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంక్షేమ సంఘం తరఫున ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని భట్రాజు సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు,గౌరవ అధ్యక్షులు చక్రాల రేవతి నంద్ భట్,ఫెడరేషన్ కమిటీ సలహాదారులు అంబటి రవీందర్ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వ్యాసభట్టు నరేందర్ రాజు,అడ్వకేట్ సరికొండ శ్రీనాథ్ రాజు,తోపాటు పలువురు సంఘ సభ్యులు కోరారు.ఈ మేరకు నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ... ఫెడరేషన్ కులాలకు పాలకమండలి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మురళీధర్,సభ్యులు తిరుమలగిరి సురేందర్,రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్,తెలంగాణ బిసి ఫెడ రేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బెల్లాపు దుర్గారావు,కీర్తి యుగంధర్, గ్రేటర్ అధ్యక్ష కార్యదర్శులు బనాల శ్రీకాంత్ చారి,పులిరాజు అశోక్,బీసీ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం న్యాయవాదులకు అతిధులు అవార్డులు ప్రధానం చేశారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 26 నవంబర్ 2025.చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త సమ్మెట రమ- బిక్షపతి. కుమారుడు -నగేష్- అంకిత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఈ కార్యక్రమంలో ఉప్పర్ పల్లి గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ అందే. పార్వతి, చెన్నారావుపేట మండల యువ నాయకుడు వట్టే. శ్రీనివాస్ రెడ్డి, పెండ్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు



## ఆమ్ ఆద్మీ పార్టీ 13వ వార్షికోత్సవ సందర్భంగా,

# నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ,పార్టీ జెండా ఆవిష్కరణ

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:26 నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ,పార్టీ జెండా ఆవిష్కరణకార్యక్రమం చేపట్టడం జరిగింది ..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ %జా% సీ కే ఆర్. అన్సారీగ పతాకావిష్కరణ చేసిమాట్లాడుతూ, డాక్టర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ,పార్టీ ఆవిష్కరణ జరగటం.. గడిచిన కొద్ది కాలంలోనే జాతీయ పార్టీగా ఆవిర్భవించడం, దేశంలో ఉన్నటువంటి నలుమూలల పార్టీని బలోపేతం జేస్తూ ,పార్టీ యొక్క పథకాలను, ఇతర పార్టీలకు సైతం కనువిప్పు చేసే విధంగా, విద్య వైద్యంలో, పెను మార్పులను తీసుకువచ్చి రాజకీయానికే వన్నె తీసుకురావడం జరిగింది.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో, పార్టీని నడుపుతూ ,దేశ రాజకీయాలలో వణుకు పుట్టిస్తున్నారు ,మిగతా పార్టీలు కుల ,మత ల, పేరు చెప్పుకొని ఓట్లను అడుగుతుంటే, అభివృద్ధిని మాత్రం చూపించి ,ఓటును అడిగే ఏకైక పార్టీ కావున దేశంలో యువత మేలుకొని కొత్త తరహా రాజకీయాలకు పునాదులు వేయవలసిందిగా, డాక్టర్ అన్సారీ తెలపడం జరిగింది ..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అద్దంకి రవీందర్ , కీర్తి అశోక్ , బెజవాడ ప్రవీణ్, యూసఫ్ , ఈశ్వర్, సైదులు, సత్తార్, ఇషాఖ్,, వెంకటమ్మ, రాములమ్మ, శివ పాల్గొన్నారు

# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుక



జగిత్యాల జిల్లా నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రపంచ మేధావీ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారత రాజ్యాంగ నిర్మాత బాబసాహబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన వ్రాసిన రాజ్యాంగం 26 నవంబర్1949 న మన భారత రాజ్యాంగం ఆమోదం పొందిన దినోత్సవం గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి కచ్చు కొమురయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం వారు మాట్లాడుతూ మన భారత పౌరులందరికీ కుల మత భేదం లేకుండ భారత దేశమును సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని ఏర్పాటుచేసినా మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ మనకుసామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా సమాన హక్కులు, స్త్రీ లకు అన్ని రంగాలలో సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని పొందిన రోజు 26 నవంబర్ 1949.ఈ రోజున రాజ్యాంగ పరిషత్ లో తీర్మానం చేసుకుని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ,హక్కులు పొందుతున్న మన కొరకు రాజ్యాంగాన్ని రాసిన మన భారత రాజ్యాంగ నిర్మాత బాబసాహబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చుటకు తను రూపొందించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు ఆమూల్యమైన మన"భారత రాజ్యాంగం" ఆమోదించిన దినోత్సవం సందర్భంగా మన భారతీయ పౌరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పుర ప్రముఖులు నర్సాపురం రవీందర్, తాడూరి సత్యనారాయణ,ఆవుల సత్యం,చౌటపల్లి తిరుపతి, కలకోట సత్యం,భోజనపు శ్రీనివాస్,సిరికొండ తిరుపతి,చెవులమాద్ది,సంతో ష్,చెవులమద్ది రమేష్, తాడూరి వంశీకృష్ణ, అంజయ్య,లక్ష్మణ్, శ్రీకాంత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

కలిసి వచ్చే శక్తులతో పంచాయతీ ఎన్నికల్లో పోటీప్రజా గొంతుక నవంబర్ 26 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు.బుధవారం ములకలపల్లి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటుతుందని అట్లాగే కలిసివచ్చే రాజకీయ పార్టీలతో పోటీ చేస్తామని అన్నారు.గతంలో సిపిఎం పార్టీ నుండి గెలిచిన ప్రజా ప్రతినిధులు నీతి నిజాయితీతో కూడిన పరిపాలన ప్రజలకు అందించారని అవినీతికి తావు లేనటువంటి పరిపాలన కావాలంటే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,నాయకులు పోడియం వెంకటేశ్వర్లు, గౌరీ నాగేశ్వరరావు మాలోత్ రావుజ,వూకంటి రవికుమార్,నిమ్మల మధు, పాయం అమల తదితరులు పాల్గొన్నారు.

# కవి శీర్షిక"రాజ్యాంగనేత అంబేద్కర్"

పురాణాలతో పోల్చలేని వాడు
ఏచరిత్రకు అందని వాడు
అందమైన రూపమున్నోడు
కొత్త చరిత్రనే సృష్టించినోడు
తనకు తానేచైతన్యంగా నిలిచినోడు
యుగ పురుషుడై నిలిచి
చరిత్రకు ఓ మార్గ నిర్దేశం చేసి
భారత చరిత్రనే తన తలపాగ గా చుట్టుకున్న ఓ కారణ జన్ముడు
ఓ మహెూన్నత వ్యక్తి...
దృఢమైన మానసిక సంకల్ప బలం కలవాడు..భారతమాతకు నుదుటిబొట్టుగా
రాజ్యాంగాన్నిచ్చిన.దళిత సూర్యుడు..!! బహుజనుల బంధువు.అసూయాద్వేషాలు లేనోడు..వర్గ వర్ణ భేదాలు లేనోడు.
ఆత్మవిశ్వాసమున్నోడు...
అనంత చైతన్యమున్నోడు...
దళితులను ఉద్ధరింప దిగి వచ్చిన క్రాంతి..బహుజనులను నడిపించే
ఓ మార్గ దర్శి ఓ శాంతి పథం
లోతైన చూపు ఉన్నోడు..
లోకాలను తిరిగినోడు...
లొసగులన్నీ తెలిసినోడు...
విశ్వాన్ని జయించినోడు...
విశ్వరూపమై నిలిచినోడు...
జాతి కొరకు..నీతికొరకు
నీడకొరకు నిలువెత్తు నిలిచినోడు!!తడబడని అడుగులతో...
ముడి పడని మాటలతో...
చూపులతో మలుపుతిప్పి...
ఎదలోతుల్లో ఉవ్వెత్తున
ఎగసిపడే ఆవేదనను తొలిగించి
వెలుగులెన్నో నింపినోడు!!
దళిత జాతులకు దమ్మున్నోడు
బహుజనులకు అండై నిలిచినోడు
కులమతాల సంకెళ్లు తెంచినోడు
బానిస బతుకులను ఉద్ధరించినోడు
అరమోడ్పు చూపులతో...
సమస్తాన్ని వీక్షించే నేర్పుతో...కుంగిపోయిన వారిని చేయూతనిచ్చిన నేర్పరి విద్యావేతగా..రాజ్యాంగనేతగా,మహెూన్నతవ్యక్తిగా..తనజాతి మూలాల్లోనారుపోసి.నీరుపోసితాను కంచై నిలిచాడు.. ఒరిగిపోతున్న తన మూలాల వాసులకు ఊతమై,కుంగిపోతున్న తన జాతి వాసులకు ఊపిరై నిలబడ్డాడు!!అతని ఆలోచనల్లోఆవేదన వుంది...ప్రతి క్షణం ఓ వీక్షణం..సమాజం గుండెలో ఓ నిజకాంతి..లోలోపల నిశ్శబ్ద రణం..జగతి గతికి ఓ కొత్త మార్గం..తనలో మానవత్వపు విలువలు సమానత్వపు వెలుగులు నడిచే మార్గాలు!!అంతరాత్మలో ఎన్నెన్నో మార్గాలు!!కులవివక్ష..కుటిలనీతిఉక్కుపాదాలకింద నలిగినదాహార్థులను దగ్గరికి చేర్చిఅభయహస్తం నొసగిన.నిజమైన దేవుడు.నిజం తెలిపినోడు"అంబేద్కర్"!!ఘంటసాల పెంటయ్య తెలుగు పండితులు ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి. వికారాబాద్ జిల్లా.






# ఆరోగ్యవిషయాలుఅడిగితెలుసుకున్న చైర్మన్ మువ్వ విజయ్ బాబు :

సత్తుపల్లి నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ :డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ గారి తండ్రి గారిని పరామర్శించిన, చైర్మన్ మువ్వాసత్తుపల్లి పట్టణం లో కాకర్లపల్లి రోడ్ నందు నివాసం ఉంటున్న డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ తండ్రి అయిన ఇమ్మడి రంగారావు ని,ఆరోగ్య రీత్యా పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన చైర్మన్ మువ్వా విజయబాబు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జక్క కొమురయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు

# అర్పించిన బీసీ సంఘం నాయకులు

పూలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 26 నవంబర్ 2025.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో మాజీ ఎంపిపి, బీసీ నాయకులు జక్క అశోక్ యాదవ్ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, నర్సంపేట పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, నర్సంపేట మండల నాయకులు కడారి కుమారస్వామి, సంగినేని లకన్ ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు గొర్రె వంశీ, మద్దెబోయిన రమేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

## బి సిరిజర్వేషన్ లను మంట కలుపుతున్న కాంగ్రెస్

# ప్రభుత్వ వైఖరికి నిరసనగా “42% బీసీ రిజర్వేషన్లసాధనసమితి”పిలుపు




నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:26 రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా చీఫ్ కన్వీనర్ నేలపట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మధ్య ప్రకటించిన 42% బి సి రిజర్వేషన్ ల విషయంలో ప్రభుత్వం చర్యలు 2 కోట్ల మంది బీసీల జీవితాలతో ఆడుకుంటూ, ఆగం చేస్తూ వారిని అగ్నికి ఆహుతి చేస్తున్నట్టుగా ఉందని, మొత్తంగా బి సి ల ఆత్మగౌరవంపై దెబ్బ కొట్టారని, ముందేమో “%దీజ% ల కామారెడ్డి డిక్లరేషన్” అని, ఆ తర్వాత స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ 42% రిజర్వేషన్లు అన్నారని, కానీ ఇది 9వ షెడ్యూల్లో పెట్టించడానికి పోరాడకుండా రాజ్యాంగ బద్ధత, చట్ట బద్ధత లేని పనికిరాని చట్టాలు చేసి అవి కోర్టుల ముందు చెల్లక బి సి ల పరువు తీసి బి సి ల నోట్లో ఈ ప్రభుత్వం మన్ను కొట్టిందని అన్నారు.మిగతా అన్ని బి సి, ఎస్సీ, ఎస్టీసంఘాల్ని, సామాజిక కార్యకర్తలను, పౌర సమాజాన్ని కలుపుకొని నిరసన కార్యక్రమాలు విజయవంతం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ప్రేక్షక పాత్ర వహిస్తున్న బి ఆర్ ఎస్, బి జె పి పార్టీ లను కూడా ఎండగడతామని అన్నారు.బి సి రిజర్వేషన్ల ను 22 శాతానికి తగ్గించిన జి వో నెంబర్ 46 ను తక్షణం రద్దు చేయాలి. ఎన్నికలు వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో 42% బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు తలారి రాంబాబు, గర్దాసు బాలయ్య, నేరెళ్ల లింగయ్య, చెనిగల నాగరాజు, మామిడి జగన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 28న జరిగే గీతన్నల రణభేరి

## బహిరంగ సభనుజయప్రదం చేయండి

కెజికెఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్గూరి గోవిందు, మడ్డి అంజిబాబు ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 26)సూర్యాపేట:కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28న సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేలాదిమంది కల్లుగీత కార్మికులతో గీతన్నల రణభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు గీత కార్మికులందరూ వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలుగురి గోవిందు,మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 28వ తేదీన కొత్త బస్టాండ్ భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి మహా ప్రదర్శన నిర్వహించి అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ, ప్రధాన వక్తగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. నవంబర్29,30 తేదీలలో అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు హాజరవుతారని చెప్పారు. ఈ రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలోని గీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం అన్నారు.ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్, గునగంటి కృష్ణ , జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ స్వీకరణ పక్రియ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో మరియు ఎమ్మార్వో లా ఆధ్వర్యంలో ఎలక్షన్ నోటిఫికేషన్ పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో రాళ్ళబండి రాంబాబు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.మధిర మండలంలో రేపటి నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లకు నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుంది.మధిర మండలంలో మొత్తం ఎనిమిది క్లస్టర్ల నుండి నామినేషన్లు స్వీకరించబడతాయని నామినేషన్ వేసే వ్యక్తులు స్వయానా నామినేషన్ దాఖలు చేయాలని ఏ ఇతరుల నుండి నామినేషన్లు స్వీకరించబడవుఅని అన్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి నిబంధనలకు లోబడి కొత్త ఎకౌంటును ఓపెన్ చేసి ఆ అకౌంట్ డీటెయిల్స్ అఫిడవిట్ నామినేషన్ అప్లికేషన్ పూర్తిగా పూర్తి చేయాలి.సర్పంచి పోటీ చేసే జనరల్ కేటగిరీకి సంబంధించి 2000, ఎస్సీ, ఎస్టి, బీసీ 1000 రూపాయలు, వార్డు మెంబర్ కు పోటీ చేసేవారు జనరల్ కేటగిరి 500 ఎస్సీ ఎస్టీ బీసీ 250 రూపాయలు నామినేషన్ రోజే చెల్లించాలిఅని అన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జగిత్యాల జిల్లా నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు.భారత రాజ్యాంగం ఆమోదించి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ “భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాధమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బందిచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శ్రీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# నూతన సిరి జ్యుయాలరీస్ షాప్ ను ప్రారంభించిన.డాక్టర్: ఎమ్మెల్యే,

సత్తుపల్లి నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్:సత్తుపల్లి మండలం, లో పలు కార్యక్రమాల్లో, పాల్గొన్న, శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. సత్తుపల్లి నియోజకవర్గం.సత్తుపల్లి పట్టణం, బాలాజీ దియెటర్ ఎదురుగ నూతన సిరి జ్యుయాలరీస్ షాప్ ను ప్రారంభించిన. ఎమ్మెల్యే,బుగ్గపాడు గ్రామం లో నాగేంద్ర స్వామి గుడి లో పూజా కార్యక్రమం లో పాల్గొన్న. రాగమయి దయానంద్. పెనుబల్లి మండలం, వి యం,బంజర్ గ్రామం లో శ్రీ మహాలక్ష్మి 1 గ్రామ్ గోల్డ్ జ్యుయాలరీ,ఫాన్సీ ఐటమ్ నూతన షాప్ ను ప్రారంభించిన, రాగమయివి యం,బంజర్ ఆంజనేయ స్వామి గుడి లో అయ్యప్ప స్వాముల విరుముడి పూజా కార్యక్రమం లో పాల్గొన్న, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. సత్తుపల్లి పట్టణం, 23 వ వార్డ్, హైపర్ ప్రక్కన రిటైర్డ్ టీచర్ వాసిరెడ్డి మధుసూదన్ రావు కి, అనారోగ్యం కారణం గా వారిని పరామర్శించిన..డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ, ఏఎంసి, చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,సీనియర్ నాయకులు కమల్ పాషా, కిసర రాంబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ లు, డైరెకర్స్,సత్తుపల్లి పట్టణం, మండలం, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ. నాయకులు, పాల్గొన్నారు.






# పంచాయతీ ఎన్నికలు: కలెక్టర్ కోయ శ్రీ హర్ష కీలక సూచనలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నిబంధనలు, పారదర్శకత అత్యంత ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మొదటి విడత పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా ఎన్నికల విధానంపై కలెక్టర్ కీలక దిశానిర్దేశం ఇచ్చారు.కలెక్టర్ వివరించిన ప్రకారం, శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం మండలాల్లోని 99 గ్రామ పంచాయతీలు, 896 వార్డుల్లో మొదటి విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను నవంబర్ 27 ఉదయం 10 గంటలకు విడుదల చేయాల్సి ఉంటుందని తెలిపారు. నోటిఫికేషన్‌తో పాటు పంచాయతీల వారీగా ఓటరు జాబితాలను కూడా ప్రచురించాలని సూచించారు.నామినేషన్లు నవంబర్ 27 నుంచి 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించాలి. రిటర్నింగ్ అధికారుల వద్ద ఆధునిక, సుగమమైన ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.నామినేషన్లపై కేసులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తంగా, నిబంధనల ప్రకారమే నిర్ణయాలు తీసుకోవాలని హెచ్చరించారు.100 మీటర్ల పరిధిలో మార్కింగ్ చేసి, పోలీసుల సమన్వయంతో భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు దాఖలయ్యే నామినేషన్లను టి – పోల్ యాప్ వెబ్‌సైట్‌లో సమయానుకూలంగా నమోదు చేయాలని ఆదేశించారు.నామినేషన్ల పరిశీలన నవంబర్ 30న పూర్తి చేసి, చెల్లుబాటు అయిన అభ్యర్థుల జాబితా ప్రకటించాలి.అపీల్స్‌కు డిసెంబర్ 1 సాయంత్రం 5 గంటల వరకు గడువు,డిసెంబర్ 2న వాటి పరిష్కారం,డిసెంబర్ 3 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ గడువును కలెక్టర్ వివరించారు. అదే రోజు తుది అభ్యర్థుల జాబితా ప్రచురించాలి.ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థులకు 8 కన్నా ఎక్కువ, వార్డు సభ్యులకు 6 కన్నా ఎక్కువ నామినేషన్లు నమోదైతే వెంటనే తమకు సమాచారం అందించాలని చెప్పారు.“ప్రతి అధికారి కొత్తగా ఎన్నికల విధులు చేపడుతున్నట్లు భావించి జాగ్రత్తగా పనిచేయాలి. చిన్న అనుమానాన్నైనా శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలి. నిబంధనలపై పూర్తి అవగాహన లేకుంటే పోలింగ్ ఏజెంట్లు ఒత్తిడి తీసుకొస్తారు” అని కలెక్టర్ హెచ్చరించారు.కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నరేందర్, ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాపయ్య పేటలో ఉన్న సుద్దరేవు కట్టను ప్రారంభించిన




మొగిలి వెంకటరెడ్డి.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 26 నవంబర్ 2025చెన్నారావుపేట మండలం, పాపయ్యపేట గ్రామంలో దొంతి మాధవరెడ్డి సహకారంతోగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య ఆధ్వర్యంలో, స్థానిక కార్యకర్తలతో కలసి సుద్ధ రేవు కట్టను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. సుద్దరేవు కట్టను గతంలో2025 రైతులు పడుతున్న ఇబ్బంది చూసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మోరీలు , కంకర బండ్లబాట చేయడం జరిగింది. కానీ గత నెల క్రితం కురిసిన వర్షానికి మోరిలపై కంకర మొరం కొట్టుకపోవడం జరిగింది. దొంతిమాధవరెడ్డి పెద్ద మనసుతో రైతులు పడుతున్న ఇబ్బందు చూసి పాపయ్యపేట రైతులు ఇబ్బంది పడకూడదు అని సి డి ఎఫ్ నిధులు మంజూరు చేసి రెండవసారి మరమ్మత్తుల పనుల చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాపయ్యపేట రైతుల సంతోషం వ్యక్తం చేశారు రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, గ్రామ ఉపాధ్యక్షుడు బుడిగే వెంకటేశ్వర్లు,మాజీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్ , మాజీ ఉప సర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, గ్రామ కోశాధికారి మొర్రి వీరస్వామి, కోరి అశోక్ , అన్న కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్ మేడి సంతోష్ , కన్నం కుమార్. యూత్ నాయకుడు వినోద్, అన్న కొమురయ్య , ఎదర బోయిన ఉప్పలయ్య. పాపయ్యపేట రైతులు పాల్గొన్నారు

# కుమ్మరిపల్లిమోడల్‌స్కూల్‌లో పోలీస్

## కళాబృదం చేత అవగాహన కార్యక్రమం





జగిత్యాల జిల్లా నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో ఉదయ్ కుమార్ ఎస్సై ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కళాబృందం వారు పోలీసు చట్టాలు, షీ టీం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, గాంజా నిర్మూలన, రోడ్డు ప్రమాదాల పైన అవగాహన, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, డయల్ 100, అనేక పోలీసు చట్టాల పైన పోలీస్ కళాబృందం చేత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోలీసు కళాబృందం అనేక చట్టాల పైన పాటలు పాడడం జరిగింది మరియు ఈ సందర్భంగా ఎస్సై ఉదయకుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని, సైబర్ నేరాల పట్ల మోసపోవద్దని చైతన్యంతో మెలగాలని, గొప్ప చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని విద్యార్థులకు చైతన్యపరిచినారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ , అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు , పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం27 నవంబర్2025

# దివ్యాంగులకు ఆటల పోటీల నిర్వహణ - జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నవంబర్ 28 న జిల్లాలోని దివ్యాంగులకు ఆటల పోటీల నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లా లోని దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భాముగా 18 సం.. రాల లోపు, 18 నుంచి 54 సంవత్సరాల వయసు వారికి ప్రత్యేకంగా అందులకు పరుగు పందెం, షాట్ పుట్, చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు పాట్ పుట్, జవలింగ్ త్రో , క్యారం బోర్డు పోటీలు, బదిరులకు ,పరుగు పందెం,జవెలింగ్ , షాట్ పుట్ పోటీలు, మానసిక వికలాంగులకు పరుగు పందెం, షాట్ పుట్ ఆట పోటీలు ఉంటాయని తెలిపారు.ఆట పోటీలు ఉదయం 08:00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయము గ్రౌండ్ నందు ప్రారంభమగును. ఆసక్తి గల దివ్యాంగులు అందరు హాజరై విజయవంతం చేసి పాల్గొనవలసిందిగా కలెక్టర్ ప్రకటనలో కోరారు.



# బిజెపి నుండి నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

## రాజకీయంలో చక్రం తిప్పిన మాజీ వైస్ ఎంపీపీ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం నక్క వాని గూడెం గ్రామపంచాయతీకి రిజర్వేషన్ బిసి రావడంతో బిఆర్ఎస్ పార్టీలోకి గ్రామ యువకులు మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకున్నారు. బిజెపి పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు పోతుల వెంకటేష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి పార్టీ మారడం జరిగిందని ,రానున్న ఎన్నికలలో నక్క వాని గూడెం గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలిచి బీఆర్ఎస్ జెండా ఎగర వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్టీల చేరిన వారిలో కుంటిపల్లి శివ , చెరుకూరి క్రాంతి ,బొడిగె బాలరాజు, గుంటుపల్లి దుర్గేష్, పోతుల సిద్ధులు పయ్యావుల సాయి, పయ్యవుల రంజిత్, ఉన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అరకుల నరసింహులు,కట్టెల స్వామి , ఏలూరి భాస్కర్ రెడ్డి, ఏలూరిరాజు రెడ్డి, జక్కుల, గుండని కృష్ణ, ఈదులకంటి కర్ణాకర్రెడ్డి, ఈదులకంటి విజయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి ..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిఒక్కరూ గౌరవించాలని మండల ఎమ్మార్వో మణిధర్ తెలిపారు భారత రాజ్యాంగ దినోత్సవాన్నిపురస్కరించుకుని బుధవారం మండల కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మణిధర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగ పరిరక్షణకు, దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించి, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ అనూష,కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఒక్క రోజు ఒక్క రూపాయి చాయి...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో పాలకేంద్రం దగ్గర దేవరకొండ మల్లేశం వారి తల్లిదండ్రులు లింగయ్య ఎల్లమ్మ, నరసయ్య ఎల్లమ్మ జ్ఞాపకార్థం ఒక్క రూపాయికి ఒక్కరోజు చాయిని ప్రారంభించారు. ప్రజల కోసం తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తనవంతుగా ఈ కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని, రేపటి నుండి ఖర్చుల దృష్ట్యా ఐదు రూపాయలకు ప్రజలకు చాయ్ అందించనున్నట్లు తెలియజేశారు.

# అనాథలకు సహాయం చేయడమే జీవిత పరమార్థం



ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 26)షేక్ సత్తార్ సాహెబ్కుమారుడు షేక్ కమల్ హాసన్ పుట్టిన రోజు సందర్భంగా మా కేర్ మరియు కన్సర్న్ సేవా సంస్త సహాయ సేవా కార్యక్రమాల్లో బాగంగా అల్లాహు తాల కల్పించిన అవకాశంతో మా పిల్లల సహకారంతో హైదరాబాద్ మోతినగర్ లోని శ్రీ ఆదర్శ ఫౌండేషన్ హోం లో 35 అనాథ విద్యార్థులకు ఉలన్ బ్లాంకెట్స్, పళ్ళు, బిస్కెట్స్ మరియుస్వీట్లు పంపిణీ చేయడం జరిగిందిఈ సహాయ సేవా కార్యక్రమంలో నాతో పాటు నా కుమారుడు షేక్ కమాల్ హాసన్, సోగరా బేగం, జాన్ సైదులు మరియు వి ఫై టీవీ స్టాఫ్ పాల్గొనడం జరిగినది

# ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టివేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (నవంబర్26) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో శాయంపేట ఎస్సై పరమేశ్వర్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం రావడంతో గ్రామంలోని కడెం రాజమ్మ తన ఇంటి వద్ద గుడుంబా అమ్ముతునట్లు కనిపించడంతో వెంటనే పట్టుకొని 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని పంచినామని నిర్వహించి ఆమెపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎవరైనా సరే గుడుంబా అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ హెచ్చరించారు.

# మైనార్టీ గురుకుల విద్యార్థుల ప్రతిభ



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఅండర్-14 బాయ్స్ కోకో పోటీలలో మధిర మైనారిటీ గురుకుల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మన మధిర మండలానికి తృతీయ బహుమతి సాధించి పెట్టారు. అదే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 బాయ్స్ కోకో సెలెక్షన్ లో వై. సాయి చరణ్ స్టేట్ కి ఎంపిక అయ్యాడు.విద్యార్థులను ఈవిధంగా స్టేట్ కు సెలెక్ట్ అయ్యేలా తీర్చి దిద్ది మార్గదర్శకులైన పి ఇ టీ,ఎస్ అనురాధ మరియుపీడీ, కె. సైదులు మరియు విద్యార్థులనుపాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె షమీమ్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కలపదొంగల పట్టివేత



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్అక్రమంగా టేకు చెట్లను నరికి వేస్తున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో, రాయికల్ ఫారెస్ట్ రేంజ్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఇద్దరు టేకు దొంగలను పట్టుకున్నట్లు ఫారెస్ట్ అధికారి తెలిపారు. అడవి జంతువుల వేట అక్రమంగా చెట్లను నరికిన కఠినమైన చర్యలు తీసుకుంటామని విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టీ.భూమేష్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ, బీట్ ఆఫీసర్ రత్నాకర్, బేస్ క్యాంప్ వాచర్ బాపూరావు, జన్నారం డాగ్స్వర్డ్ బీట్ ఆఫీసర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు

# ప్రపంచ దేశాలలో కెల్లా భారత రాజ్యాంగం గొప్ప రాజ్యాంగం



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (నవంబర్26) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడు వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముక్కెర ముఖేష్ మాదిగ, అరకిల్ల దేవయ్య మాదిగ హాజరై నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించడం వలన ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు అగ్రకులాల అగ్రవర్ణ పేద వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వం లభించడం జరిగింది సమాజంలోని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు చెందుతుందని రాజ్యాంగంలో పొందుపరిచిన ఫలాల ఆధారంగానే భారత రాజ్యాంగం వలనే స్వేచ్ఛ గౌరవం వచ్చింది ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం జరిగింది భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మారేపల్లి చిరంజీవి మాదిగ,విజయ్ మాదిగ, మరియు తిరుపతిరెడ్డి, వంశీ, కిరణ్, చందు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక



ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా శ్రీమతి నళిని శ్రీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1947 లో భారతదేశంలో భిన్న మతాలు, భిన్న సంస్కృతులు కుడిన మన దేశానికి ఒక దృఢమైన ప్రజాస్వామ్య బద్ధమైన ఒక రాజ్యాంగం కావాలని నిర్ణయించడం జరిగింది. భారత రాజ్యాంగ డ్రాఫ్టన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మరియు సమన్యాయం ప్రజలందరికీ సమాన హక్కులు మన రాజ్యాంగంలో పొందుపరిచా రు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1949 నవంబర్ 26వ తేదీన భారత ప్రభుత్వా వానికి రాజ్యాంగాన్ని అప్పగించారు. ఈ రోజునే రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1950 జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాము భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని గొప్పతనాన్ని మనం స్మరించుకోవాలి అని తెలియజే ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు అధ్యాపకులు జోనాతాన్ బాబు రాజేంద్ర కుమార్ లక్ష్మీకాంతం పద్మావతి రామకృష్ణ రమేష్ రాజేంద్ర ప్రియ కుమార్ రెడ్డి ఏ యూఎం కృష్ణ యు డి సీ మదర్ సాహెబ్ ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన

# అయ్యప్ప స్వాములు



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక)దేవేంద్రుడు మార్గశిర శుద్ధ షష్ఠినాడు దేవసేనతో "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి" వారికి అత్యంత వైభవంగా వివాహము జరిపించిన రోజును శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి గా పరిగణిస్తారు. సందర్భంగా సుబ్రమణ్య స్వామి కిప్రత్యేక పూజలు నిర్వహించిన పీపల్ పహాడ్ అయ్యప్ప సేవా సమితి.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అయ్యప్ప భక్తులు నల్లెంకి శేఖర్ స్వామి గట్టు మల్లేష్ స్వామి సిలివేరు నరేష్ స్వామి బత్తుల మల్లేష్ గౌడ్ స్వామి శేఖర్ స్వామి కార్తికేయ స్వామి మహేష్ స్వామి నర్సిరెడ్డి స్వామి శీను స్వామి పాల్గొనడం జరిగింది



# గ్రంథాలయంనుప్రారంభించిన...

ప్రజాగొంతుకజిల్లాప్రతినిధిఎద్దులదేవేందర్రెడ్డిజోగులాంబగద్వాల.జోగులాం బగద్వాలజిల్లాఇటిక్యాలమండలంలోనిమండలప్రజాపరిషత్పాఠశాలచాగా పురంనందుజిల్లావిద్యాశాఖఅధికారిసందర్శించిపాఠశాలలోగ్రంథాలయం నురిబ్బన్,కటింగ్,చేసిప్రారంభించడంజరిగింది.ఈసందర్భంగాఆమెవిద్యా ర్థులనుగణితంకుసంబంధించిఎక్కాలనుఅడగడంజరిగిందిఅదేవిదంగా2వ తరగతిపిల్లలతోతెలుగుచదివించడంజరిగింది.విద్యార్థులుచక్కగాచదవడం తోడీఈవోవిద్యార్థులను,ఉపాధ్యాయులనుఅప్రిసియేషన్ చేయడంజరిగింది.ఈకార్యక్రమంలోఇటిక్యాల,ఎర్రవల్లిమండలాలవిద్యాధి కారులుఉన్నతపాఠశాలలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయబృందంతదిత రులుపాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించి అందించిన రోజు సందర్భంగా బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగం పట్టికను ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య బలిజ రాజారెడ్డి అంబేద్కర్ మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్ కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్లే మైకేల్, తాజా మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది సుజాత మురళీధర్, సామల గంగా నరసయ్య ,కాంగ్రెస్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్ ,మ్యాదరి రాజేష్, మగ్గిడి వెంకటి ,సామల దశరథం, ఉయ్యాల శేఖర్, చిట్యాల లచ్చయ్య, బలిజ రాజశేఖర్, నల్లాల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## రాజ్యాంగంపై అవగాహన

**శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 26 (ప్రజాగొంతుక) :** అన్యాయాలు, అక్రమాలు, అరాచకాల నుంచి కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణ కల్పించిందని ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య నాగేశ్వరరావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం గౌలిదొడ్డిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు భారత రాజ్యాంగ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ %+%. రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి విద్యార్థులు భారతరాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా ఉండాలని రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. రాజ్యాంగంపై గౌర వం కలిగి అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులు కలిగి అభివృద్ధి చెందేం దుకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అధ్యాపకులు బసవయ్య , సత్యనారాయణ, లింగయ్య , బిక్షమయ్య , కిషోర్, అంజి, డాక్టర్ లింగరాజు విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### గండీడ్ మండల కేంద్రంలో ఘనంగా
## భారత రాజ్యాంగ దినోత్సవం

**గండీడ్ నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాతనే ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించబడ్డాయి. ఈ రోజుల్లో వ్యవస్థ నడుస్తుందంటే కారణం భారత రాజ్యాంగం మాత్రమే అని ప్రతి ఒక్కరు తెసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరం రక్షించుకోవాలి .ఈ కార్యక్రమంలో.మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ముశ్రీఫ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల్ చెన్నయ్య, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హాస్నాబాద్ వెంకటయ్య, డప్పు కళాకారుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు హస్నబాద్ చంద్రయ్య, కర్ణాకర్ రెడ్డి, దోమ మైపాల్ రెడ్డి, బద్దుల వెంకటయ్య, బి.కిష్టయ్య, కొమ్ము మల్లయ్య, పసల మైబు కుమ్మరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలి....





**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్**పట్టణానికి చెందిన విస్డం స్కూల్ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు బుధవారం రోజు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు, ప్రమాదాల మీద రాయికల్ మండల కేంద్రం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులుట్రాఫిక్ సిగ్నల్స్,హెల్మెట్, సీట్ బెల్ట్, వాహనాల వేగం నియంత్రణ, జీబ్రా క్రాసింగ్,రోడ్డు మలుపులు, వంతెనలు వంటి సూచికల నమూనాలను తయారు చేసి కూడలి ల వద్ద ప్రదర్శించారు.రోడ్డు భద్రత, జాగ్రత్తలకు సంబందించిన నినాదాలను నినదిస్తూ ప్రజలను చైతన్య పరిచారు.విద్యార్థులు ట్రాఫిక్ పోలీస్, ద్విచక్ర వాహనాలు, కార్లు, మొబైల్,వంటి వేశధారణలు వేసి,అందరి చేత ట్రాఫిక్ నియమాల ప్రతిజ్ఞ చేయించారు.ఈ అవగాహన ఆ ర్యాలీని ప్రారంభించి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న రాయికల్ ఎస్ఐ సుధీర్ రావ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, విద్యార్థి దశలోనే పిల్లలకు ఇలాంటి చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించే విధంగా వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ కు పోలీస్ శాఖ యొక్క సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.

## ఉద్యమకారులందరూ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలి



**ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (నవంబర్26)** :హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను స్థానిక సంస్థల ఎన్నికల లోపు ప్రారంభించాలని జరిగే ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉద్యమకారులందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపైన స్పష్టమైన ప్రకటన లేదు అని ఇప్పటికైనా స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మేనిఫెస్టో లో పెట్టినటువంటి అంశాలను ఆయన గుర్తు చేశారు.ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ వేస్తామన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామన్నారు.జార?ండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారులకు 25వేల పెన్షన్ ప్రతినెలా కల్పిస్తామన్నారు. ఉచిత రైల్వే బస్సు సౌకర్యాలను కల్పిస్తామన్నారుపదివేల కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మరో పోరాటానికి ఉద్యమకారులు అందరు కూడా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## గచ్చిబౌలి లో బడ్జెట్ స్కూల్ స్పోర్ట్స్ మీట్2025 ప్రారంభం

**శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 26 (ప్రజాగొంతుక) :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శేరిలింగంపల్లి మండలం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్%-%2025 కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాంధీ ఏంఈఓ వెంకటయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయడంలో, శారీరక%-%మానసిక వికాసంలో క్రీడల పాత్ర ఎంతో ముఖ్యమని, చదువుతో పాటు ఆటలకు సమ ప్రాధాన్యం కల్పించాలన్నారు. టగ్ ఆఫ్ వార్, త్రోబాల్, ఖోఖో, క్రికెట్, రన్నింగ్ లాంటి అనేక క్రీడలను నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. అలాగే, ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక

**ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు** బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా శ్రీమతి నళిని శ్రీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1947 లో భారతదేశంలో భిన్న మతాలు, భిన్న సంస్కృతులు కుడిన మన దేశానికి ఒక దృఢమైన ప్రజాస్వామ్య బద్ధమైన ఒక రాజ్యాంగం కావాలని నిర్ణయించడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని గొప్పతనాన్ని మనం స్మరించుకోవాలి అని తెలియజే ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు అధ్యాపకులు జోనాతాన్ బాబు రాజేంద్ర కుమార్ లక్ష్మీకాంతం పద్మావతి రామకృష్ణ రమేష్ రాజేంద్ర ప్రియ కుమార్ రెడ్డి ఏ యూఎం కృష్ణ యు డి సీ మదర్ సాహెబ్ ఎల్ డి సి జశ్వంత్ రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దీనోత్సవం



ఓదెల మండలం కొలనురు గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ మాటురి రత్నం , మహిళ నాయకురాలు పూరేళ్ళ స్వప్న , బహుజన నాయకులు సాతురి అనిల్ , మజీ వార్డ్ సభ్యులు దోడ్డె శంకర్ , సాతురి రాజేశం పల్లె సుమన్ మాటురి నర్సయ్య, సాతురి నరేష్ తదితరులు పాల్గోన్నారు

## హైదరాబాద్ కు స్వాతంత్రం ఇచ్చిన ధీశాలి పటేల్



**శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 26 (ప్రజాగొంతుక) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న యూనిటీ మార్చ్‌లో భాగంగా మియాపూర్ డివిజన్‌లో కార్యక్రమం నిర్వహించారు. విజేత సూపర్ మార్కెట్ వద్ద ప్రారంభమైన ఈ మార్చ్%-% బొల్లారం చౌరస్తా వద్ద చైతన్య కాలేజీ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "నిజాం నవాబుల అరాచక పాలనకు ముగింపు పలికి హైదరాబాద్‌కు స్వాతంత్రం తీసుకొచ్చిన ధీశాలి పటేల్ దేశ చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించారు" అని అన్నారు. అలాగే ప్రతి పౌరుడిలో "నా దేశం %-% నా గర్వం" అనే భావన పెంపొందాలని, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టుతూ నశాముక్త భారత్ దిశగా కలిసి పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి బీజేపీ నాయకులు కాంతారావు, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, యూత్ అఫైర్స్ ఆఫీసర్ ఐజాక్, చైతన్య కాలేజీ ఏజీఎం రవికుమార్, కన్వీనర్ మణిభూషణ్ తో పాటు జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**

టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జ్ టి.కౌసల్య ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ నందు పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్ పైతాన్ సి ,సి ౦౦ ,హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జిఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని తెలిపారు.జిల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు డిసెంబర్-6 లోపు టాస్క్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని , టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 9059506807 నెంబర్ నందు సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మల్లన్న పేట మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు



**జగిత్యాల జిల్లా నవంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట శ్రీ మల్లికార్జున స్వామివారి జాతర ఉత్సవాలు భక్తి శ్రద్ధల పర్వంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు దండివారం కావడంతో అన్ని దిక్కులనుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ పరిసరాలను మంగళధ్వనులతో మరింత పవిత్రంగా మార్చేశారు.ఉదయం నుంచే "మల్లన్న మల్లన్న అంటూ నాద వినిపిస్తూ వేలాదిగా వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏడాది భక్తి భావంతో నిర్వహించే ఈ జాతరను ఈసారి కూడా ఆలయ కమిటీ ఏడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తోంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు"ఈరోజు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. జాతరను ఇంత భక్తిశ్రద్ధగా నిర్వహించగలగటం మా అదృష్టం" అని ఆలయ ఫౌండర్ కొండూరి శాంతయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో వివో విక్రం, ఆలయ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.